
3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక


# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 23 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 265 / పేజీలు : 8 / వెల : రూ.5/-

లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు




## ధరణి స్థానంలో భూమాత..!!

**నిర్వహణ బాధ్యతలు ఎన్ఐసీకి.. ఉత్తర్వులు జారీ**

ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్?ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది ఎన్ఐసీ. ఎన్?ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి

..2వ పేజీలో

# సర్టిఫికెట్ల కష్టాలకు చెక్..!

**వాట్సప్ ద్వారానే పౌర సేవలు**

## ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి

- విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న
- కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా
- మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా..
- వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం
- డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు
- మరిన్ని ఉత్తమ సేవలు అందించగలం : ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**ఢిల్లీ:** ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా– ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. "విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా. మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా. ఇచ్చిన హామీ మేరకు వాట్సప్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు. మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్

..2వ పేజీలో

## ఏపీ విద్యాశాఖ... కీలక నిర్ణయం!

**టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షల విధానంలో మార్పులు..**

- ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది
- ఇప్పటికే పదో తరగతి సిలబస్ మార్పు చేసినందున పరీక్ష విధానంలోనూ మార్పులకు కసరత్తులు
- ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్‌లోని అన్ని పాఠశాలల్లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌నే అమలు చేస్తున్నారు
- సీబీఎస్ఈ విధానంలో ఇంటర్నల్ మార్కుల విధానం అమలులో ఉంది
- దీనిని కూడా అమలు చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ సమాయాత్త మవుతుంది
- ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా మార్కులు వేసుకుంటున్నాయని ఫిర్యాదులు
- డిసెంబర్ 1న కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 పరీక్ష.. నేటితో ముగుస్తున్న దరఖాస్తు గడువు

2లో

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పరీక్ష విధానంలో కీలక మార్పులు తీసుకురానుంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కసరత్తులు ప్రారంభించారు. ఇప్పటికే సిలబస్ లో మార్పులు చేసిన విద్యాశాఖ పరీక్ష విధానంలోనూ తదనుగుణంగా మార్పులు తీసుకురావాలని యోచిస్తుంది..



**అమరావతి :** వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఇప్పటికే పదో తరగతి సిలబస్ మార్పు చేసినందున పరీక్ష విధానంలోనూ మార్పులు తీసుకువచ్చేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్‌లోని అన్ని పాఠశాలల్లో

## అమరావతి డ్రోన్ సమ్మిట్ ప్రారంభం

'అమరావతి డ్రోన్ సమ్మిట్-2024' ప్రారంభమైంది. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. రెండు రోజులపాటు జాతీయ స్థాయిలో ఇది జరగనుంది. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. "సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త ఆలోచనలు చేస్తుంటారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు. దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది" అని అన్నారు. ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ సమ్మిట్‌లో భాగంగా కృష్ణా తీరంలో మంగళవారం సాయంత్రం 5,500 డ్రోన్లతో ప్రదర్శన జరగనుంది. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇది దేశంలోనే అతి పెద్ద డ్రోన్ల ప్రదర్శన కానుంది. డ్రోన్లు సుమారు అర కిలోమీటరు ఎత్తుకు గాల్లో ఎగిరి.. ఏడు ఆకృతులను ఆవిష్కరిస్తాయి.




# డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో... గేమ్ ఛేంజర్

**ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించాం**

**అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు**

- ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులు
- 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశా..
- ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం..
- అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు
- నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్
- విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారు
- ఇప్పుడు నిజమైన సంపద డేటా... భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం..
- డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు
- వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర...
- ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి
- మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం.. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం
- పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం..
- డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాం : సీఎం చంద్రబాబు

2లో



ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



**మంగళగిరి:** డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస


# డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

**(మొదటిపేజి తరువాయి)** అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ





ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. "ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించాం. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాం" అని చంద్రబాబు తెలిపారు.



# సర్టిఫికెట్ల కష్టాలకు చెక్.. !

**(మొదటిపేజి తరువాయి)** ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్, నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

# ధరణి స్థానంలో భూమాత..

**(మొదటిపేజి తరువాయి)** బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత...** మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### విజయవాడ మెట్రోను అమరావతికి...

# అనుసంధానించాలి: మంత్రి నారాయణ

**ఢిల్లీ:** కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు. విశాఖ, విజయవాడ మెట్రోపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మారడంతో మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని నియమించారు. విజయవాడలో లైట్ మెట్రోకు మళ్లీ ప్రతిపాదిస్తున్నారు. పీఎన్‌బీఎస్ నుంచి ఒక కారిడార్ ఏలూరు రోడ్డులో, మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘ ఫ్లైఓవర్‌తెన ఎన్‌హెచ్ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.

### బ్యాంకు పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు

# దరఖాస్తు గడువు పెంపు..

**వేలకు వేలు పెట్టి కోచింగ్ తీసుకుని బ్యాంకు ఉద్యోగాలకు ప్రిపరేషన్ చేయలేని వారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువరించింది. ఆశావహ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తన ప్రకటనలో తెలిపింది. మరో 4 రోజుల్లో దరఖాస్తు గడువు ముగుస్తుంది..**

**హైదరాబాద్ :** ఇటీవల పలు బ్యాంకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదలైన సంగతి తెలిసిందే. ఐబీపీఎస్ క్లర్క్, ప్రొబేషనరీ వంటి తదితర బ్యాంకు అధికారుల ఎంపికకు



విడుదలైన వరుస నోటిఫికేషన్లకు ఉద్యోగార్థులు పోటాపోటీగా ప్రిపరేషన్ చేస్తున్నారు. ఇక మరోవైపు పోటీ పరీక్షల కోసం గిరిజన స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 60 రోజుల ఉచిత శిక్షణకు దరఖాస్తు కోరుతూ ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా తుది గడువు అక్టోబరు 27 వరకు పొడిగించినట్లు గిరిజన సంక్షేమశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలో అర్హులైన ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులు గిరిజన స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కోరింది. అయితే దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.3.5 లక్షలకు మించకూడదని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఇతర వివరాలకు 040-27540104 ఫోన్ నంబరును సంప్రదించాలని తన ప్రకటనలో సూచించింది. ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య శాఖలోకి పల్నాడు ఏపీఆర్‌డీసీ కాలేజీ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నాగార్జున సాగర్‌లోని ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీని పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య శాఖలోకి మార్చేందుకు రాష్ట్ర సర్కార్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. డిగ్రీ కళాశాల భవనాలు, భూములు, రికార్డులతో సహా అన్నింటిని పాఠశాల విద్యాశాఖ నుంచి ఉన్నత విద్యాశాఖకు మార్చేందుకు ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. దీనిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించనుంది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్య సంస్థల సొసైటీ కార్యదర్శి నరసింహారావు సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**మచిలీపట్నం మెడికల కాలేజీకి పింగళి వెంకయ్య పేరు**

మచిలీపట్నంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పేరును పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అక్టోబరు 21న కాలేజీ పేరును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# స్మశానం నుంచి వినిపించిన మూలుగు శబ్ధాలు..

### తీరా వెళ్లి చూసేసరికి షాక్!

**ఆసుపత్రికి తీసుకెళ్లకుండా అక్కడే ఉన్న స్మశాన వాటికకు తరలించి వరండాలో పడుకోబెట్టి వెళ్ళారు. కొద్దిసేపటి తర్వాత వృద్ధురాలి మూలుగు శబ్దాలు విన్న స్థానికులు కొందరు అక్కడికి చేరుకుని వివరాలు ఆరా తీశారు.**

కరీంనగర్ జిల్లాలో హృదయవిదారక ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు ఉన్న వృద్ధురాలిని స్మశానంలో వదిలి వెళ్లిపోయారు గుర్తు తెలియని వ్యక్తులు.. స్మశానం నుంచి మూలుగు శబ్ధాలు ఉన్న స్థానికులు వెళ్లి చూసేసరికి ప్రాణాలతో ఉన్న వృద్ధురాలు కనిపించింది. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కూకట్ల రాజవ్వ (70) అనే వృద్ధురాలిని ఇవ్వాలా ఉదయం ఎవరు లేని సమయంలో స్మశాన వాటికలో ఉన్న




వరండాలో వదిలేసి ఘటన చోటు చేసుకుంది. వృద్ధురాలు అయిన రాజవ్వకు భర్త కొద్ది రోజుల క్రితం చనిపోయాడు. కొడుకులు, బిడ్డలు లేకపోవడంతో మేనల్లుడు అయిన కూకట్ల తిరుపతి ఇంటి వద్ద గత కొంత కాలంగా నివసిస్తోంది. వృద్ధురాలు అయిన ఆమెకు అనారోగ్య సమస్యలు, ఆమె రోజువారీ రీత్యా పనులు చేసుకోకపోవడంతో తిరుపతి కుటుంబ సభ్యులకు భారంగా మారింది. అయితే మంగళవారం(అక్టోబర్22) ఉదయం రాజవ్వ సోదరి పిల్లలు తిరుపతి ఇంటికి వచ్చి చికిత్స కోసమని సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తున్నామని చెప్పారు. డయాలసిస్ చేపిస్తానని ఆమెను ఒక ఆటోలో కూర్చోబెట్టుకుని తీసుకెళ్లారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లకుండా అక్కడే ఉన్న స్మశాన వాటికకు తరలించి వరండాలో పడుకోబెట్టి వెళ్ళారు. కొద్దిసేపటి తర్వాత వృద్ధురాలి మూలుగు శబ్దాలు విన్న స్థానికులు కొందరు అక్కడికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. దీంతో అసలు విషయం బయటపడటంతో స్థానిక ఎమ్మార్వోకి సమాచారం ఇచ్చారు స్థానికులు. సంబంధిత అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని ఆమె మేనల్లుడు కూకట్ల తిరుపతి పిలిపించి మందలించారు. కాగా, ఆసుపత్రిలో చికిత్స చేయించి, రాజవ్వ బాగుగోలు చూసుకుంటామని చెబితే పంపించామని, వాళ్ళు ఇలా చేస్తారని అనుకోలేదని తిరుపతి తెలిపాడు.

### పేలుడు ఘటన జరిగి మూడు రోజులు కాకముందే..

# సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ,** హైదరాబాద్‌లోని పలు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ పాఠశాలలకు మంగళవారం బాంబు బెదిరింపు ఈ మెయిల్‌లు రావడంతో ఆందోళన సృష్టించింది. ఢిల్లీలోని రెండు పాఠశాలలు, హైదరాబాద్‌లోని ఒక పాఠశాల బెదిరింపుల లక్ష్యాలు వచ్చాయి. ఇవీ సోమవారం అర్ధరాత్రి వచ్చినట్లు తెలుస్తుంది. న్యూ ఢిల్లీలోని రోహిణి ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని CRPF పాఠశాల




గోడ నుండి బలమైన పేలుడు సంభవించిన రెండు రోజుల తర్వాత ఇలా బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. మే నెలలో ఢిల్లీలోని 131 పాఠశాలలకు బాంబు బెదిరింపు ఇమెయిల్‌లు వచ్చినప్పుడు ఇలా వచ్చాయి. ఈమెయిల్స్‌లో 'స్వరైమ్' అనే పదం ఉంది. ఇది ఇస్లామిక్ స్టేట్ ఇస్లామిస్ట్ ప్రచారాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగించే అరబిక్ పదం అని ఢిల్లీ పోలీసులు తెలిపారు. బెదిరింపులు బూటకమని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలు ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

### ఆ పరిస్థితి వస్తేనే బలగాల

# ఉపసంహారణ: ఆర్మీ చీఫ్

**చైనా సరిహద్దులో బలగాల ఉప సంహరణపై ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పందించారు.**

**ఢిల్లీ:** 2020 కంటే ముందున్న పరిస్థితి ఏర్పడితేనే బలగాలను వెనక్కి రప్పిస్తామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. "ఏప్రిల్ 2020 ముందునాటి యథాతథ స్థితికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాం. ఆ తర్వాతే బలగాల ఉపసంహరణ, ఎల్ఏసీ వద్ద సాధారణ నిర్వహణను పరిశీలిస్తాం. 2020 నుంచి మా వైఖరి అదే. చైనాతో సరిహద్దుల్లో విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. బఫర్‌జోన్‌లోకి ప్రవేశించబోమని ఒకరికొకరం భరోసా ఇచ్చుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.



వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. తాజా ఒప్పందం ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం విలేకరుల సమావేశంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. "వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. గత కొన్ని వారాలుగా దౌత్య, సైనిక సంధానకర్తలు జరుపుతున్న చర్చల ఫలితంగా ఈ పురోగతి చోటుచేసుకుంది" అని ఆయన తెలిపారు. రష్యాలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు మంగళవారం ప్రధాని మోదీ బయల్దేరతారనగా ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రకటన వెలువడటం గమనార్హం. సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశాలున్నాయని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఘర్షణల నేపథ్యంలో ఇరు దేశాలు ఎల్ఏసీ వెంబడి భారీ స్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తూర్పు లద్దాఖ్‌లో ప్రతిష్టంభనకు ముగింపు పలికేందుకు భారత్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని మంగళవారం చైనా ధ్రువీకరించింది. సరిహద్దు సంబంధిత సమస్యలపై మిలిటరీ, దౌత్య మార్గాల ద్వారా రెండు దేశాల మధ్య కొంతకాలంగా సంప్రదింపులు కొనసాగాయని తెలిపింది. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి భారత్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించింది.

# ఏపీ విద్యాశాఖ కీలక నిర్ణయం!

**(మొదటిపేజి తరువాయి)** ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌నే అమలు చేస్తున్నారు. విద్యార్థులు కూడా తమ పాఠశాలల్లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ చదువుతూనే రాష్ట్ర బోర్డు పరీక్షలు రాస్తున్నారు. అయితే సీబీఎస్ఈ విధానంలో ఇంటర్నల్ మార్కుల విధానం అమలులో ఉంది. దీనిని కూడా అమలు చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ సమాయాత్త మవుతుంది. అయితే గతంలో సీసీఈ విధానంలో ఇంటర్నల్ మార్కులు విధానం అమలులో ఉండగా.. 2019లో దీనిని రద్దు చేశారు. ఇంటర్నల్ మార్కుల విషయంలో ప్రభుత్వ బడులు నిబంధనలు పాటిస్తున్నప్పటికీ.. ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా మార్కులు వేసుకుంటున్నాయని ఫిర్యాదులు రావడంతో గతంలో ఈ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ఇక విద్యాశాఖ తాజా నిర్ణయంతో 2025-26 విద్యాసంవత్సరం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాత పరీక్షకు 80 మార్కులు, 20 ఇంటర్నల్ మార్కులు ఇవ్వనున్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా మార్కులు వేసుకోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకువచ్చేలా కార్యచరన రూపొందిస్తున్నారు. సీబీఎస్ఈలో ఇంటర్నల్ మార్కుల 20కి 20 వేసుకోకుండా ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రస్తుతం పదోతరగతి పరీక్షల్లో సూక్ష్మ, లఘు ప్రశ్నలు 12 ఇస్తున్నారు. వీటికి ఒక్కో దానికి అరమార్కు,



తేలికైన 8 ప్రశ్నలకు ఒక్కో మార్కు చొప్పున ఇస్తున్నారు. వీటిని ఒక్కో మార్కు ప్రశ్నలుగా విద్యాశాఖ మార్పు చేయనుంది.

**డిసెంబర్ 1న కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 పరీక్ష.. నేటితో ముగుస్తున్న దరఖాస్తు గడువు**

నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీలు ఆలిండియా స్థాయిలో ప్రతీ ఏటా న్యాయ విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా క్లాట్ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటి దరఖాస్తు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగుస్తుంది. ఇదులో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటాయి. అండర్-గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ (ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా డిగ్రీ), పోస్ట్-గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ (ఏడాది ఎల్ఎల్ఎం డిగ్రీ) ప్రవేశాలకు క్లాట్ పరీక్ష డిసెంబర్ 1వ తేదీన నిర్వహిస్తారు. ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోని వారు ముగింపు సమయంలోపు జనరల్ అభ్యర్థులు రూ.4,000 ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, బీపీఎల్ అభ్యర్థులు రూ.3,500 చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు.

# మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పరిశీలన

### త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**పార్వతీపురం అక్టోబర్ 22 సూర్య న్యూస్** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఎదురుగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని,నాణ్యతలో రాజీపడద్దని అన్నారు.జిల్లా కేంద్రంలో వైద్యశాల మెరుగుకు పూర్తిస్థాయిలో శ్రద్ధ చూపుతున్నామని అన్నారు.మల్టీ స్పెషాలిటీ పూర్తయితే దూర ప్రాంతాలకు కేసుల రిఫర్ తగ్గుతుందని అన్నారు.కొన్ని విభాగాల్లో నిపుణుల వైద్య సేవలో అందుబాటులో తీసుకువస్తే ఈ ప్రాంత ప్రజలకు ప్రధానంగా గిరిజనులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.ఇంజనీరింగ్ అధికారులు పనులు పై పూర్తిస్థాయిలో శ్రద్ధచూపి సకాలంలో నిర్మాణాలకు పూర్తయ్యేలా దృష్టి సారించాలన్నారు.



### అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన

# బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా డిమాండ్


**కాకినాడ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** కాకినాడ జిల్లాకే ప్రతిష్టాత్మకమైన అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) డిమాండ్ చేసింది. సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా కలెక్టరేట్ లో ని జేసీ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కి కాకినాడ ముఖద్వారం ఇంద్రపాలెం లాకులు వద్ద ఉన్న ప్రతిష్టాత్మక అంబేద్కర్ కాంస్య విగ్రహం కు 100 మీటర్లు దూరంలో ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపును అక్కడ నుంచి వేరే చోటకు తరలించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్పిఐ నేతలు అందించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడం జరిగిందని ఈ సందర్భంగా 21 రోజులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. అంబేద్కర్ విగ్రహానికి 100 మీటర్ల దూరంలో బ్రాంది షాపు ఏర్పాటు చేయడం వల్ల మద్యం సేవించిన మత్తులో ఎవరైనా అంబేద్కర్ విగ్రహానికి అపచారం తలపెట్టే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బ్రాందీ షాప్ ను ఆనుకునే ఉపాధ్యాయ అసోసియేషన్ మందిరం ఉందన్నారు. యానం నుంచి సామర్లకోట వెళ్లే వాహనాలు ఆ షాపు ముందు మార్గం నుండే వెళ్లాలని ఆ మార్గం మందు బాబులతో తరచూ బ్లాక్ అవుతుందని ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆయన వివరించారు. మహనీయుని విగ్రహానికి ఆనుకుని ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును వేరే చోటకి తరించుకోవాల్సింది గా షాపు యజమాన్యాన్ని ఆదేశించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శీలం వినోద్, బి.అప్పారావు, బీర విజయకుమార్, టి స్వప్న, పి.మంజు పాల్గొన్నారు.




### పుట్ట గొడుగుల మాదిరిగా విరివిగా అనుమతులు లేని


# చీటీ పాటల నిర్వాహకులు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోపట్టణం మండలంలో మధ్యతరగతి ప్రజలు డబ్బులను దాచి పెట్టుకోడానికి నెలవారీ పొదుపు కోసం చీటిలను వేయడం జరుగుతుంది.చీటి పాటదారులు ఇంటి మధ్యలోనే ఉండటంతో పది వేల రూపాయల నుండి లక్షలలో చీటి పాటలను పాటలు నడిపే వారు ఎటువంటి అనుమతులు లేకుండా చీటిలు నడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను చీటి పాటల పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండానే వారిని ఆకర్షించి ముగ్గులోకి దించుతున్నారు.నెలవారీ చీటిల కోసం అష్ట కష్టాలు పడుతూ నగదును చెల్లిస్తున్నారు.ప్రభుత్వ అనుమతులు లేని చీటి పాటదారులు మొదట చీటి పాటల నగదును పాటలు పాడుకున్న వారికి మురిపెంగా ఇవ్వడంతో తీసుకున్న వారు ప్రచారంతో మధ్య తరగతి ప్రజలు కొత్తగా చాలామంది చీటి పాటలను వేయడానికి ముందుకు వస్తున్నారు.దీనితో చీటిల సంఖ్యలను పెంచడంతో అనుమతులు లేని పాటల నిర్వాహకులకు కమీషన్లతో ఆదాయం పెరగడంతో అప్పటి దాకా కనబడని కోట్లు,లక్షలు డబ్బులు కనబడటంతో నిర్వాహకులు ఇంత డబ్బులను ఎలా దక్కించుకోవాలన్న ఆశతో పక్కదారులు వెతకడంతో చీటి పాటల కోసం నెలవారీ కట్టుతున్న వారు వారి చేతులలో మోస పోతున్నారు.దీనితో పోలీసులను,చట్టాని ఆశ్రయిస్తే వచ్చే చీటి పాట డబ్బులు కాస్త రావనే భయంతో మధ్య తరగతి ప్రజలు భయటకు చెప్పకుండా నోరును వారు కుట్టేసుకున్నారనే చెప్పుకోవచ్చు.దీనితో చీటి పాటల కోసం చివరి వరకు ఉన్న,పాట పాడుకున్న వారికి వారి కుటుంబ అవసరాలకు డబ్బులు అందక ఆత్మహత్య చేసుకుంటున్నారనే వాదనలు లేకపోలేదు.ఇప్పటికే ఆకోవలోకి చిల్లకల్లు లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన బహిర్గతం అయింది.ఇప్పటకైన రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చీటి పాటలు నడుపుతున్న నిర్వాహకులను ప్రత్యేకంగా నిఘా తొ ఆరా తీసి అట్టి నిర్వాహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకొన్ని,అనుమతులు లేని చీటి పాటల వల్ల ఆర్థికంగా నష్టపోకుండా ప్రజలకు అండగా ఉండి న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులు ఆదిశగా ఆలోచించాలని పలువురు కోరుకుంటున్నారు



# రీ సర్వే సమస్యలపై దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మార్వో

**కొడవలూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం రామన్నపాలెం గ్రామంలో గ్రామసభ జరిగింది.రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ పరిష్కార కార్యక్రమంలో భాగంగా కొడవలూరు మండలంలోని రామన్నపాలెం పంచాయతీలు తహసిల్దార్ స్ఫూర్తి అధ్యక్షతన రీ సర్వే కి సంబంధించి గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో రైతులకు రీసర్వేలో వచ్చిన పలు సమస్యలను తహసిల్దార్ కి వివరించారు.రైతుల నుండి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.రైతులు తెలిపిన సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతామని తహశీల్దార్ స్ఫూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ నాయకులు డేగా దయాకర్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.




# పండ్లు కాదు..కాన్సర్ పుండ్లు..!

## పండు కొంటే రోగం ఫ్రీ..?

**పార్వతీపురం అక్టోబర్ 22 సూర్య న్యూస్ :** ఆరోగ్యానికి మంచిదని ఫలాలును ఆహారంలో తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు.అయితే అవే ఫలాలు ఇప్పుడు శరీరంలో విష రసాయనాలను నింపుతున్నాయని, ఫలితంగా లివర్ ,కిడ్నీ, గ్యాస్టిక్ ,చర్మవ్యాధుల వంటి ఇతర సమస్యలు మూల కారణం అవుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక రోగాన్ని తెచ్చి పెడుతున్నాయని పలువురు వైద్య నిపుణులు తెలుపుతున్నారు. వివరాల్లోకి వెళితే.. పచ్చిగా ఉన్న కాయలును కొంతమంది వ్యాపారస్తులు నిషేధిత కాలుష్యం కార్బైట్లను ఉపయోగించి పండ్లుగా మారుస్తున్నారు. ముఖ్యంగా రోజువారి ఉపయోగించే అరటి, బొప్పాయి, యాపిల్, ద్రాక్ష, దానిమ్మ పండ్లలో నిషేధిత కాల్షియం కార్బైట్ మరియు ఇతర రసాయనాలు ఉపయోగించి మార్కెట్లో అమ్ముతున్నారు. ఫలితంగా ప్రజల శరీరాల్లో విష రసాయనాలు పేరుకుపోతున్నాయి. ఫలం తింటే రోగం ప్రతిఫలం అన్నట్లు శరీరంలో పరిస్థితులు మారుతున్నాయి. ఇటీవలే ఈ పరిస్థితులపై హైకోర్టు ఘాటుగా స్పందించింది. ఉగ్రవాదులు కంటే నిషేధిత రసాయనాలతో ఫలాలను పండించే వ్యాపారస్తులు దేశానికి పెను ప్రమాదమని,మీ కాసులు కోసం ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతారా అని చీవాట్లు పెట్టింది . అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షణ లోపమే ప్రజలకు శాపంగా మారుతుందని, మీరేమి పనిచేస్తున్నారని రెండు తెలుగు రాష్ట్రాల ఫుడ్ సేఫ్టీ అధికారులకు మొట్టికాయలు పెట్టింది.దీంతో అధికారులు కొన్ని రోజులు పలు చోట్ల దాడులు నిర్వహించారు. మరి కొన్ని చోట్ల హడావుడి చేసి మమ అనిపించారు. దీంతో పరిస్థితులు మరలా యదా స్థితికి వచ్చాయి. వీటిపై జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదులు, వినతలు అందుతున్నాయి. ఇటీవలే పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ కు రసాయనాలు వినియోగించి కృత్రిమంగా పండించే ఫలాలువిక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. మరి వీటన్నింటి పైపార్వతీపురం మన్యం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు తీసుకుంటారా లేదా వినతులు , ఫిర్యాదులు సదా మామూలే అని పెడ చెవిన పెడతారో వేచి చూడాలి. మరోవైపు సేంద్రీయ పద్దతులు ద్వార పండించే ఫలాలు, కూరగాయలు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు పట్ల ప్రజలకు అవగాహన కలుగుతుంది.వీటిపై పార్వతీపురం జట్టు ఆశ్రమ నిర్వాహకరాలు పద్మజ, ప్రముఖ వైద్యులు ద్వారాపురెడ్డి రామ్మోహన్ లు అనేక సంవత్సరాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తుండటం విశేషం.







# భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

### తహశీల్దార్ రమాదేవి

**మహానంది అక్టోబర్ 22 సూర్య న్యూస్:** రైతుల భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని సచివాలయం-2 లో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో రైతులు భూ సమస్యలు తెలిపితే, 15 రోజుల్లో సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ విస్తీర్ణాలు తక్కువ ఉన్న ఎక్కువ ఉన్న, సరిదిద్దుకోవాలన్న, పేర్లలో తప్పులు ఉన్న చేసుకోవచ్చన్నారు.భూ సమస్యలకు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు,ఈ గ్రామ సభలోనే అందజేయచ్చు అన్నారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీ సర్వే తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ . సుబ్బారావు, మండల సర్వేయర్ రఫీ, వీఆర్వో లు జేజి బాబు,చలమయ్య, టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీశైల దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, నాగేశ్వరరావు, తలారులు కాశన్న, తదితరులు పాల్గొన్నారు.




# భూమి సమస్యలు తీర్చడానికే గ్రామ సభలు

### తహసీల్దార్ అనీల్ కుమార్

**సంజామల అక్టోబర్ 22 సూర్య న్యూస్** గ్రామ సభలు మొదటి రోజు దత్తాపురం గ్రామములో నిర్వహించడం జరిగింది తహసీల్దార్ అనీల్ కుమార్ గ్రామ సభలో మాట్లాడుతూ భూమి రీ సర్వే జరిగిన గ్రామా లలో సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహించడం జరుగుతావుంది భూమి సమస్యల కొలతల విషయం మరియు పాస్ బుక్ లో పేర్లు తప్పుగా వున్నా ఇంకా భూమి సంబంధించిన సమస్యలు వున్నా అర్జీ రూపంలో ఇస్తే పరిష్కరిస్తామన్నారు.ఈ గ్రామసభలో రైతులు అర్జీలు ఇవ్వడం జరిగింది ఇంకా గ్రామసభలు మండలము లోని 22వ తేదీ ఎగ్గొని ,23వ తేదీ మంగపల్లె,25వ తేదీ మిక్కినేనిపల్లి, 29వ తేదీ ముక్క మల్ల, 30వ తేదీ నట్ల కొత్తూరు నవంబర్ ఒకటవ తేదీన రామభద్రుని పల్లి, నవంబర్ రెండవ తేదీన వసంతాపురము గ్రామాలల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సభలో తహసీల్దార్ అనీల్ కుమార్ రీ సర్వే డిటి తులసి కృష్ణ విలేజ్ సర్వేయర్ సురేఖ వీఆర్వో నరసింహ రెడ్డి కమ్యూనిటీ సర్వేయర్ కృష్ణయ్య పాల్గొన్నారు.




# కొమరం భీమ్ 123 వ జయంతి వేడుకలు

**కర్నూలు అక్టోబర్ 22సూర్యన్యూస్** ఆదివాసీల ఆత్మగౌరవ పోరాట యోధుడు కొమరంభీమ్ అని యస్సీ యస్టీ బిసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక కర్నూలు జిల్లా బి క్యాంపు నందలి ప్రధాన కార్యాలయంలో కొమరంభీమ్ 123 వ జయంతి కార్యక్రమ మును మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం.రాజేశ్వరి పాల్గొని కొమరంభీమ్ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొమరంభీమ్ ఆదివాసీల హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అలుపెరుగని గిరిజన ఉద్యమ నాయకుడు కొమరంభీమ్ అని ఆమె అన్నారు.కొమరంభీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుందని ఆమె తెలిపారు.




# ఎంపీడీవోను సన్మానించిన జనసైనికులు

**పామిడి అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండల ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎంపీడీవో ని మంగళవారం జనసేన పార్టీ నాయకులు సన్మానించి పలు సమస్యల గురించి మాట్లాడుతూ పామిడి పట్టణంలో ప్లాస్టిక్ సమస్య మురుగునీరు పోకుండా ఉన్నందున డ్రైనేజీ సమస్య ప ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలు బారిన ఇప్పటికైనా మీరు ఇబ్బందులు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా చూడాలని అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జి కొట్టాల సూరి,రామాంజనేయులు,వీర ప్రతాప్, నాగేంద్ర,రాజు, నాగరాజు,కొట్టాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డుకు అడ్డంగా దుకాణాల పెడితే...

# ఎంతటి వాడిని ఉపేక్షించేది లేదు

## చిరు వ్యాపారస్తులు ఎవరు అధైర్య పడకండి...త్వరలో మీకు లబ్ధి చేకూర్చి న్యాయం చేస్తాం: ఈవో గోపాల్

**పామిడి అక్టోబర్ 22 సూర్య న్యూస్** పట్టణంలో పంచాయతీ స్థలాన్ని కొంతమంది కాంప్లెక్స్ వారు కబ్జా చేసి యదేచ్చంగా పూల బండ్ల వారికి దుకాణాల వారికి బాడుగలు తీసుకుని పబ్బం గడుపుకొని రోడ్డుకు అడ్డంగా ఉండేవారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండలం ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి గోపాల్ ఎక్కడ అధైర్య పడకుండా ఎవరికి భయపడకుండా ప్రజలే పరమావధిగా పని చేస్తూ ముందుకు వెళుతూ గత కొన్ని సంవత్సరాలు ఎవరూ చేయలేని పని చేసి చూపిస్తూ శభాష్ ఈవో అనిపించుకుంటూ రోజురోజు పట్టణం అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించు రోడ్డు విస్తరణకు పెద్దపీట వేయడం పామిడి ప్రజలు చాలా సంతోషపడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే గతంలో చాలామంది అధికారులు వచ్చి వారి సొంత ప్రయోజనాలు చూసుకొని తూతూ మంత్రంగా అభివృద్ధి చేయకుండా మామూలు మత్తులో మునిగితేలి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించారు అలా కాకుండా కొంతమంది డబ్బులు తీసుకుని గమనించిన ఇప్పుడున్న ఈవో ఎవరికీ గాని మీరు ఎక్కడ డబ్బులు ఇవ్వొద్దండి ఇస్తే నా దగ్గరికి రండి ఎవరికైనా నేను చర్యలు తీసుకుంటా ఎవరు నాకు బంధువులు కాదు పేద ప్రజలను నాకు బంధువులు అనే రీతిగా మాట్లాడటం ఎద్దులపల్లి రోడ్లు ఉన్న తోపుడు బండ్ల వారు సంతోషపడుతున్నారు.ఇలాంటి ఈవో ఉండటం వల్ల పామిడి పట్టణంలో రోజురోజుకీ అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నందుకు ఈవో కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ ప్రజలు అనంతరం ఈవో మాట్లాడుతూ నేను పామిడి పట్టణానికి అభివృద్ధి చేయడానికి వచ్చాను ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి నాకు తెలియకుండా ఎక్కడపడితే అక్కడ తోపుడుబండ్లు రోడ్డుకు అడ్డంగా పెట్టి వాహనాదారులకు ఇబ్బందులు కలిగిస్తే కచ్చితంగా వారిని ఎంతటి వారిని ఉపేక్షించేది లేదు కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.








# గొర్రెల పెంపకం దారులకు సబ్సిడీపై రుణాలను అందించాలి

**మండల గొర్రెల పెంపకం దారుల సహకార సంఘ అధ్యక్షుడు ఎం.అమానుల్లా**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** జిల్లాలో గొర్రెల పెంపకం దారులకు ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించి వారికి తోడ్పాటు అందించాలని, కర్నూలు



జిల్లా, ఆలూరు తాలూకా, హొళగుంద మండలంలోని మండల గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు ఎం. అమానుల్లా అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకం దారుల చైర్మన్ ఎన్నికల లో ఏకగ్రీవంగా ఎన్నికైన కురువ శ్రీనివాస్ గారి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా అక్కడికి విచ్చేసిన జిల్లా తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి మరియు ఎంపీ నాగరాజును కలిసి జిల్లాలో గొర్రెల పెంపకం దారులు పడుతున్న ఇబ్బందులను వారికి విన్నవించారు. గొర్రెల పెంపకం దారుల పరిస్థితి అధ్వానంగా ఉందని వారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందించటంతో పాటు ప్రతి గ్రామంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి అందులో గొర్రెల పశుగ్రాసం వేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని వారికి తెలిపారు. దీనికి ఎంపీ నాగరాజు మరియు తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి సానుకూలంగా స్పందించి గొర్రెల పెంపకం దారుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వారికి సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కోడు మూరు ఎమ్మెల్యే దస్తగిరి ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల కాపలాదారులు మాజీ చైర్మన్లు నాగేశ్వర యాదవ్ రాం పుల్ల యాదవ్ వివిధ గ్రామాల నుంచి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

**జీలుగుమిల్లి అక్టోబర్ 22 సూర్య న్యూస్** జీలుగుమిల్లి మండల పరిధిలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోగలరు అని సిఐటియు మండల



కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ముఖ్యంగా యువత వినియోగించాలని దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎక్కువగా యువకుల మీద ఉందని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చిలో జరగనున్నాయి ఆ ఎన్నికలలో 2021 అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ పొందిన ప్రతి ఒక్కరు, నవంబర్ 26వ తేదీ లోపు ఓటు నమోదు చేసుకోవాలని, అందుకు డిగ్రీ ప్రొవిజినల్ లేదా ఓడి, ఆధార్, ఓటర్, ఐడి, పాస్పోర్ట్ సైజ్ తో ఫార్మ్ 18 అప్లికేషన్లు పూర్తి లిమిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేసి మండల తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని లేదా ఆన్లైన్ లో కూడా అప్లై చేసుకోవచ్చు అని అన్నారు. ఓటు దరఖాస్తు కోసం మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సిపిఎం కార్యాలయం వద్ద మమ్మని సప్రదించాలని అన్నారు. సంప్రదించిన వారికి అప్లికేషన్ పూర్తి చేసి గేజిటెడ్ ఆఫిసర్ సంతకం చేపించి తాసిల్దార్ , కార్యాలయంలో మేమే అందజేస్తామని అన్నారు ఎవరైనా అప్లికేషన్ కావాలి అనుకుంటే చిట్టి బొమ్మల కొండలరావు సిఐటియు మండల కార్యదర్శి 6303125722 గల నెంబర్ కి సంప్రదించాలని కోరారు.

# టపాసుల విక్రయదారులకు నిబంధనలను తప్పనిసరి

**కోవూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోదీపావళి పండుగ సందర్భంగా కోవూరులో టపాసులు



విక్రయదారులు తప్పనిసరిగా ఫైర్ సిబ్బంది సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి అన్నారు. కోవూరు లోని సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసులు షాప్ యజమానులు నిబంధన ఉల్లంఘిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు టపాకాయల షాప్ లను జనవాసాలకు దూరంగా పెట్టాలన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ఇతరులకు కూడా ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం టపాకాయల దుకాణాలు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈయన వెంట కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తదితర సిబ్బంది ఉన్నారు.

# రైతుల కోసం నిరంతరం పనిచేస్తాం

**అగ్రికల్చర్ అధికారి లీనా వసుంధర**

**పామిడి అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలో ఉన్న రైతుల కోసం పంటలో ఏ మందు వాడితే బాగుంటుందో తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా




పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిన అందులో భాగంగానే పామిడి మండలం అనంపల్లి ఖాదర్ పేట గ్రామ రైతులతో జొన్నలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు పూర్తిగా తెలియజేస్తూ వీటితోపాటు ఏదైనా పొలంలో రైతులకున్నష్టాలు కలిగించే మందులు వాడిన ఎరువులు నకిలీ రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే కల్చర్ అధికారిని ఆ సంబంధిత అధికారులు సంప్రదిస్తే మీకు సలహాలు సూచనలు ఇచ్చి పంటలో అధిక దిగుబడి వచ్చేటట్లు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ఎందుకంటే రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ఒక రైతు పంట పండిస్తే వందలాది కుటుంబాలు బాగుపడుట కాయం మేము కూడా అగ్రికల్చర్ అధికారి కావడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసులు అర్చన రామాంజనేయులు రైతులు హరికృష్ణ , రవి, విరూపాక్షి,చంద్రశేఖర్ రెడ్డి, మునిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమం 50 ఏళ్ళుగా చారిత్రాత్మకం

**గోడపత్రికలు ఆవిష్కరణ...పీ.డీ.ఎస్.యూ తాలూకా కార్యదర్శి మునిస్వామి**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** 50 ఏండ్ల పీ.డీ.ఎస్.యూ విద్యార్థి ఉద్యమం చారిత్రాత్మకం అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు )స్థానిక ఆలూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో, నవంబర్ 5 న విజయవాడలో జరిపే 50 ఏండ్ల పీ.డీ.ఎస్.యూ అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై పి.డి.ఎస్.యు ఉద్యమించిన ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6 గంటల్లోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. పి.డి.ఎస్.యు విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడు తుందన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్మెంట్ ఫీజులకు




వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయి అన్నారు. పి.డి.ఎస్.యు నాయకులను ఉత్పత్తి చేసే కేంద్రంగా ఉందని ఈ సంస్థలో పనిచేసిన నాయకులు అనేక ప్రజా సంఘాల్లో వారి పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం పనిచేస్తున్నారన్నారు. బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయని ఉద్యమాల నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,రంగవల్లి,కోల శంకర్,స్నేహలత, మారోజు వీరన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ లో, నవంబర్ 5న విజయవాడలో జరిగే సభలను విజయవంతం కావాలని సభ స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం,సమ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకు అధ్యక్షులు హనుమేష్ మల్లీనాయక్ ఉపాధ్యక్షులు దుర్గానాయక్ సురేష్ చంద్రశేఖర్ ఈరన్న కృష్ణ చందు శివశంకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ప్రొఫెషనల్ ఆధ్వర్యాన ఉచిత షుగర్ పరీక్షలు

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** స్థానిక ఈశ్వర్ నగర్ వద్ద ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ "ఆశ్రయ" వృద్ధుల సంక్షేమ ఆశ్రమం లో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్




ఆధ్వర్యంలో ఆశ్రమం లోని వారందరికీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ" డయాబెటిస్ అనేది ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయనప్పుడు లేదా శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేనప్పుడు సంభవిస్తుంది అని మధుమేహం యొక్క లక్షణాలు అతిగా దాహం వేయటం సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన చేయవలసి ఉండటం అస్పష్టమైన దృష్టి అలసటగా అనిపించుట అనుకోకుండా బరువు తగ్గడం వంటివి చూడటం జరుగుతుందని కాలక్రమేణా మధుమేహం గుండె, కళ్ళు, మూత్రపిండాలు మరియు నరాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తుంది అని తెలిపారు. శరీర బరువును నియంత్రణ లో ఉంచుకోవడం ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల మితమైన వ్యాయామంతో శారీరకంగా చురుకుగా ఉండటం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మరియు చక్కెర మరియు కొవ్వు పదార్థాల ను నివారించడం,పొగాకు మద్యం అలవాట్ల కు దూరంగా ఉండటం వంటి అలవాట్ల తో ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ ప్రొఫెషనల్ అద్యక్షుడు బి రవికుమార్, బి వి ఎస్ ఎన్ రెడ్డి, వీరభద్ర రావు, ఆశ్రమం లోని పెద్దలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**ఆర్డిటి సంస్థ తరపున ఘనంగా నిర్వహణ**

**చిలమత్తూర్ రూరల్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండల పరిధిలోని కొడికొండ జడ్పీ హైస్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఉద్దేశించి లేపాక్షి ఏరియా టీమ్




లీడర్ జయశంకర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లోనూ ముందుకు పోవాలని అదే విధంగా ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బాలికలు చాలా జాగ్రత్తగా మంచి నడవడికలతో ముందుకు పోవాలని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ గోపాల్ నాయక్ ,మహిళా టీచర్స్, ఆర్డిటి సి ఓ లక్ష్మీనారాయణ, చెన్నారెడ్డి ,నరసింహమూర్తి, ఉమెన్స్ సెక్టర్ ఉషా మేడం ,స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట అక్టోబర్ 22 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్




ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో జీవిజే బాయ్స్ హై స్కూల్లో మంగళవారం ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల బాల బాలికల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. దీనిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తాతయ్య రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, పాఠశాల స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు,నాయకులు పితాని శ్రీనాథ్, చిట్టూరి రమేష్, చెన్న బాలకృష్ణ, కట్ట నవీన్ మరియు వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు మరియు స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దృష్టికి... బడిదేవర కొండ సమస్య

**జనవాణిలో ఫిర్యాదు చేసిన పిఓసి ఆదాడ మోహన్ రావు**

**పార్వతీపురం, అక్టోబర్ 22 సూర్య న్యూస్** పార్వతీపురం లోని బడిదేవరకొండ సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు జనసేన పార్టీ పార్వతీపురం నియోజకవర్గం పిఓసి ఆదాడ మోహన్ రావు తెలిపారు .మంగళవారం మంగళగిరిలో జరిగిన జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల రామకృ ష్ణకు బడిదేవర కొండపై జరుగుతున్న అక్రమ గ్రానైట్ తవ్వకాలపై ఫిర్యాదు





అందజేశానన్నారు. ఫిర్యాదుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించారన్నారు. అయితే వారు ఫోన్ ఎత్తకపోవడంతో ఈ సమస్యపై తీవ్రంగా స్పందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిదేవర కొండపై గ్రానైట్ తవ్వకాల అనుమతులకు కుట్ర జరిగిందని ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాలతో కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులు కలిసి కుట్రపూరితంగా బడిదేవర కొండపై అక్రమ తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసినట్లు ఆరోపించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారన్నారు.

# అత్యధిక సభ్యత్వ నమోదు కావాలి

**పానిశెట్టి వెంకటేశ్వర్లు బీజేపీ పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్**

**సుజాతనగర్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** సభ్యత్వ నమోదు – 2024 కార్యక్రమం లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం లో మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ ఆధ్వర్యంలో సుజాత నగర్ మండల కేంద్రం లో పత్తి రైతుల వద్దకు మరియు వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఈ దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారు కాబట్టి ప్రతి పక్షాలు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన ప్రజలు మోడీ ని మూడోవ సారి ప్రధాన మంత్రి ని చేసినారు అని అన్నారు అదేవిధంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి భద్రతే ముఖ్యం అని పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ప్రజలు గుర్తించి ప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వం తీసుకున్నారు అని ఇప్పుడు కూడ బీజేపీ సభ్యత్వ రికార్డు ను మల్లి బీజేపీ పార్టీ నే బ్రేక్ చేస్తుందని అన్నారు. అత్యంత సామాన్యులు కూడ బీజేపీ పార్టీ లో జాతీయ అధ్యక్షులు, ప్రధానులు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు ఎం ఎల్ ఏ, ఎం పీ లు ప్రజా



ప్రతినిధులను చేసే పార్టీ బీజేపీ అని అన్నారు, ఎటువంటి తారతమ్యాలు లేకుండా కష్టపడి పనిచేసే వారికీ విలువ ఇచ్చే ఏకైక పార్టీ బీజేపీ అని అందుకే ప్రజలు స్వచ్ఛందంగా ఈ రోజు బీజేపీ పార్టీ సభ్యత్వాలు తీసుకుంటున్నారని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల లాగ సభ్యత్వం చేసుకుంటే ఇన్సూరెన్స్ ఉంటుంది లేక ఇతర లాభాలు ఉంటాయి అని ప్రజలకు ఆశ చూపి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ కాదని ఈ దేశ వ్యాప్తంగా ఎటువంటి అసమానతలు లేకుండా అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేస్తున్న మోడీ పని తీరు బీజేపీ పార్టీ నిర్మాణాత్మకమైన సిద్ధాంతాలు ప్రజలకు చెప్పి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. కేవలం ఈ దేశ ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం వారి వ్యక్తి గత జీవితాలు త్యాగం చేసి పని చేస్తున్న ఎందరో మహనీయులు ఉన్న పార్టీ కేవలం బీజేపీ అని అందుకే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ స్వభ్యత్వం తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ , కుందూరు లక్ష్మీనారాయణ రెడ్డి, మలోత్ మోహన్,భూక్యా బాలు, తేజవట్ విజయ్,గణేష్,నరేష్, హర్షవర్ధన్ ,శ్రీను,శంకర్,బిక్కులాల్ , రెడ్డి, బలరాం లు పాల్గొన్నారు

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నంద్యాల త్యాగరాజ స్వామి దేవస్థానం నందు

# ధన్వంతరి స్వామి జయంతి వేడుకలు

**ఆలయ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు.**

**నంద్యాల అక్టోబర్ 22 సూర్య న్యూస్** స్థానిక నంద్యాల పట్టణంలో స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ నందు శ్రీశ్రీ శ్రీ సీతారాను లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ



స్వామి దేవస్థానం నందు నాయిబ్రాహ్మణ కులదైవమైన వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి తేది 29-10-2024వ తేది మంగళవారం జరుపుటకు బ్రాహ్మణోత్తములచే నిర్ణయించడమైనది. తేది 29-10-2024 మంగళవారం ఉ 8-00 గం%××% నుండి ధన్వంతరి స్వామి అభిషేకము మరియు హెూమము తదితర పూజా కార్యక్రమములు జరుపబడును మరియు ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు మరియు పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. కావున భక్తులందరు మరియు బంధుమిత్రులు అందరూ సదరు కార్యక్రమము యందు పాల్గొని జయప్రదం చేసి తీర్థ ప్రసాదములు గైకొని ధన్వంతరి స్వామి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన.

# వైసీపీ షాక్..

**టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు,**

**అభివృద్ధి అజండాతో టీడీపీ చేరికలు**

**పార్టీలో డ్రామాల ఆర్టిస్టుల పరిస్థితి అయిపోయింది**

**ఎమ్మెల్యే బీవీ సమక్షంలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** కూటమి అంటే అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని దీన్ని ఆకర్షితులై ఈరోజు వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు.



ఎమ్మిగనూరు మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్లు సరోజ, వహిద్, స్వాతి, వైసీపీ మరియు సోషల్ మీడియా నాయకులు మన్సూర్ బాషా, జహీర్, వినయ్ లతో మాజీ కౌన్సిలర్ వహబ్ పాటు తదితరులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి కౌన్సిలర్లు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. గత ఐదేళ్ల నుండి టిడిపి పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలు ఉన్నారని, వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా పార్టీలో మోసం చేయాలని మోసపూరిత డ్రామాలు చేసిన వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. వైసీపీలో కౌన్సిలర్లు వారి వారి వార్డులో ఒక వైపు కూడా వేసుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. కనీసం ఒక వ్యక్తికి సహాయం చేసిన పాపనా పోలేదన్నారు. ఆఖరికి స్థానిక సంస్థల నిధులు కూడా మాజీ సీఎం జగన్ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి కష్టపడిన నిజాయితీ కార్యకర్తలకు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఏరోజు మర్చిపోడని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అజెండాతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వార్డుల్లో అభివృద్ధి చేసుకోలేక పోయారని, కౌన్సిలర్లు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తాను నెరవేరుస్తానని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారి పార్టీ అభ్యున్నతికి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విదంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో వార్డులో ఎటువంటి అభివృద్ధి చేసుకోలేక పోయారన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, టీడీపీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి గారూ మీకేం కావాలి..!

# రాజకీయమా..!పరిష్కారమా..!

**ఉదయగిరి బిసివై పార్టీ యువనాయకులు తిపిరిబోయిన రమేష్ యాదవ్**


**ఉదయగిరి అక్టోబర్ 22 సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఆధ్వర్యంలో సొంతంగా డైరీ ఏర్పాటు చేస్తే 1000 గోవులని సొంతంగా ఇచ్చి, మరో లక్ష గోవులని



తనకున్న పరిచయాలతో ఏర్పాటు చేపించే బాధ్యత తీస్కుంటా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ రాసిన లేఖ మీద స్పందించకపోవడాన్ని నెల్లూరు జిల్లా బిసివై పార్టీ యువనాయకులు, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర భక్తుడు తిపిరిబోయిన రమేష్ యాదవ్ ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి అభియోగం చేస్తే, తిరుమల పరిరక్షణ పాదయాత్ర ని పుంగనూరు నుండి తిరుమలకు సుమారు 146 కిలోమీటర్లు చేపట్టిన రామచంద్ర యాదవ్, అలిపిరి నుండి మెట్లోత్సవ కార్యక్రమం చేపట్టి, భక్తులతో పాటు సర్వదర్శన క్యూ లైన్లో వెళ్లి దర్శనం చేసుకున్న అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి గొప్ప సూచన చేసారు. లక్ష గోవుల నుండి రోజుకి సుమారు 50 టన్నుల వెన్న నుండి 30 టన్నుల నెయ్యిని ఉత్పత్తి చేయొచ్చు అని అదే నెయ్యిని దూప, దీప, నైవేధ్యాలకు వాడుకోవచ్చు అనే సూచనను పరిగణలోకి తీసుకొని, త్వరతగితిన తీసుకోకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం అని నెల్లూరు జిల్లా బిసివై యువజన పార్టీ యువ నాయకులు తిపిరిబోయిన రమేష్ యాదవ్ ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసారు.

## యువకవి లింగనబోయినకు అరుదైన గౌరవం

**జగ్గయ్యపేట అక్టోబర్ 22 సూర్య న్యూస్** ఈనెల 20వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో 24 గంటల పాటు నిర్విరామంగా వరల్డ్ తెలుగు, కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమం



జరిగింది. జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావు పాల్గొని కవితా గానం చేసినందుకు గాను అతని సాహిత్య కృషిని అభినందిస్తూ అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్,టీఎన్ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్,కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డులలో పేరు నమోదు చేస్తూ శాలువాతో సన్మానించి అభినందన జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్, బొలిశెట్టి శ్రీనివాస్, కవిసార్వభౌమ శ్రీనాథుని 13వ మునితరం వారసులు కావూరి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలి

**నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం**

**పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి...నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు కేసులు వివరాలను,వాటి పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు.గుట్కా,మట్కా, జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు.రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని





తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు,చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అధికారులందరూ తమ క్రింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన చంద్రుగొండ ఎస్సై స్వప్నను అభినందించారు.ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలున్న

# విద్యార్థులకు సాయం

**జగ్గయ్యపేట అక్టోబర్ 22 సూర్య న్యూస్** పట్టణంలోని సీతారాంపురంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, నందిగామ చర్చి ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు



డూలాస్ ట్రస్ట్ తరపున డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్(అధ్యక్షులు),, డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం (కార్యదర్శి), భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు పలకలు, నోట్ బుక్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంచి పెట్టారు. భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాల గురించి శివరాం నాయక్ తెలియజేసారు.విద్యార్థుల తల్లి దండ్రులలో ఒకరైన ధనుంజయ మాట్లాడుతూ భవిత కేంద్రము జగ్గయ్యపేటలో ఉండటం చాలా సంతోషకరమని ఈ భవిత స్కూల్ ఉపాధ్యాయులు పిల్లలకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణి ఆనంద్ డాక్టర్.పగిడిపల్లి దేవ సహాయం, రత్న వినోద్ మున్నా, డాక్టర్ పగిడిపల్లి మసీలామణి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,శివరాం నాయక్,సహిత విద్య ఉపాధ్యాయులు జానకి , ఉదయలక్ష్మి, సీఆర్పీ వెంకటేశ్వర్లు,.ధనుంజయ, ప్రత్యేక అవసరాలు పిల్లలు పాల్గొన్నారు.

## నాటు సారా ,బెల్లం ఊట స్తావరాలపై పోలీసుల దాడి – ధ్వంసం

**కర్నూల్ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలోని నెరణికి తండా కొత్తపేట తదితర గ్రామాల శివారు కొండల్లో అక్రమంగా కాస్తున్న నాటు సారా, బెల్లంఊట



స్తావరాలను మంగళ వారం ఎస్సై బాల నరసింహులు మరియు పోలీసులు దాడి చేసి వాటిని ధ్వంసం చేసినట్లు ఎస్సై బాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మధ్యము నాటు సారా బెల్లం ఊట తదితర వాటిని అక్రమంగా రవాణా జరుపుతున్న వారిపై నిఘాలో భాగంగా దాడులు జరుపుతున్నామని, అలాగే ఎవరైనా అక్రమంగా నాటు సారా ,బెల్ల ఊటలను కాస్తే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు పెద్దన్న, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు

## చేతి వృత్తిదారులకు 50% సబ్సిడీతో

# రుణాలు ఇవ్వాలి

**50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పథకాన్ని అమలు చేయాలి**

**నంద్యాల టౌన్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** రాష్ట్ర జనాభాల 30 శాతం ఉన్న చేతి వృత్తిదారులకుబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 50% సబ్సిడీతో సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పెన్షన్ పథకంద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు




కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ తో ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్. గోవర్ధన్ గారికి డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు కే రంగస్వామి కే రాఘవేంద్ర బాల నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 30% ఉన్న 28 రకాల పైగా ప్రజలు ఎంతో నైపుణ్యంతో సమాజానికి తమ చేతి వృత్తుల తో పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నారని సేవల అందిస్తున్నప్పటికీ ఆర్థికంగా అని ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.వైయస్సార్ పి ప్రభుత్వంలో చేతి వృత్తి పనులకు తగిన సహాయం చేస్తామని గొప్పలు చెబుతూ 56 కార్పొరేషన్ చైర్మన్ లను నియమించి ఒక్క రూపాయి కూడా చేతివృత్తులు దారులకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ వాగ్దానంతో పేదలను చేతి వృత్తిదారులకు ఆదుకుంటామని నాలునెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం కార్యాచరణ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చేతి వృత్తుదారుల ఆదుకునేందుకు పై డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నామని పై నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు పి. నాగరాజు. ఎం బాలకృష్ణ ఎం శ్రీకాంత్.పి రంగస్వామి ఎం వెంకటేశ్వర్లు ఎం. సుబ్బరాయుడు. బి. పవన్ కుమార్. నరసింహం. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులు 1లక్ష 44 వేలకు పైగా

# రూ.235.72 కోట్లు ఖాతాలలో జమ

**పరిశీలనలో 2,478 ధరఖాస్తులు,476 ధరఖాస్తుల బ్యాంకు ఖాతాల విఫలం**

**ఈనెల 24వ తేదీలోగా ప్రతి బాధితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు**

**బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 1 లక్ష 44 వేల 672 మంది బాధితుల ఖాతాల్లో రూ 235 కోట్ల 72 లక్షల నగదు జమచేయడం జరిగిందని పెండిరగ్‌లో ఉన్న 2,478 ధరఖాస్తులను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసకుంటున్నామని బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. అధక వర్షాలు బుడమేరు వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లింపులపై మంగళవారం నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ నిధిమీనా డిఆర్‌వో వి. శ్రీనివాసరావుతో కలిసి పాత్రికేయుల సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో సెప్టెంబర్ నెలలో సంభవించిన అధిక వర్షాలు బుడమేరు వరద ప్రభావంతో జరిగిన నష్టంలో భాగంగా హౌసింగ్ ఎయ్ఎస్ఎంఇ వాహనాలు తదితర విభాగాలకు సంబంధించి 1లక్ష 44 వేల 672 మంది వరద ప్రభావిత బాధితులకు 235 కోట్ల 72 లక్షల నగదు లబ్దిదారుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. 179 గ్రామ వార్డు సచివాలయాలలో వరద గణన జాబితాల ప్రచురణతో పాటు అదనంగా వచ్చిన ధరఖాస్తులను పిజిఆర్ఎస్ ఫ్లడ్ మాడ్యూల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఆధార్‌తో బ్యాంకు ఖాతా అనుసంధానించబడిన బ్యాంకు ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు ఖాతాలు అనుసంధానం కాని 476 ఖాతాలను అనుసంధానం చేసి చెల్లింపుల ప్రక్రియ జరిపేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇంకనూ పరిష్కరించవలసిన 2,478 ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 24వ తేదీలోగా ధరఖాస్తులను పరిష్కరించి అర్హ్వత్కెన బాధితుల ఖాతాలలో నష్ట పరిహారం చెల్లింపులు చేయనున్నామన్నారు. నష్టపోయిన ప్రతి బాధితునికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఏ ఒక్కరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అర్హ్వత్కెన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం తప్పనిసరిగా అందుతుందన్నారు. ఏ ఒక్క బాధిత కుటుంబానికి పరిహారం అందకుండా మిగిలిపోకూడదనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాదర్శకమైన చర్యలు తీసుకున్నామని ఈనెల 24వ తేదిలోపు బాధితుల ఖాతాలలో ఆర్థిక సహాయాన్ని అందించేలా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నష్ట పరిహారం అందించడం జరుగుతుందని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు.

సూర్య




### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల...

## బీసీలకు తీవ్ర అన్యాయం

**బీసీ నేత లింగంగౌడ్**

**మిర్యాలగూడ అక్టోబర్ 22 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ బీసీలకు జనాభా దామాషా



ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఈమెయిల్ ద్వారా లేఖ పంపినట్లు విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ టీచర్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన బీసీలకు ఉద్యోగాలు రాకుండా, అతి తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. ఈ యొక్క రిజర్వేషన్లు బీసీలకు ఉరితాడుగామారాయి. ఉదాహరణకు నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన డీఎస్సీ 2024 పరీక్షల్లో ఎస్జీటీ ఉద్యోగాల్లో ఓసి వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉండడంవల్ల మహిళా విభాగంలో 62.97 మార్కులకు కటాఫ్ అయితే అదే బిసి.డి విభాగం మహిళలకు 69.43 కటాఫ్ మార్కులని అన్నారు. ఇక్కడ 7 మార్కుల వ్యత్యాసం ఉందని, అదే పురుషుల విభాగంలో ఓసి అభ్యర్థికి 61.87 కటాఫు అయితే బీసీ.డీ అభ్యర్థికి 70.30 కట్ ఆఫ్ మార్క్లు అని ఇక్కడ 9 మార్కుల వ్యత్యాసం ఉందని విచారం వ్యక్తం చేశారు. ఈ రిజర్వేషన్లు ఇలాగే కొనసాగితే బీసీలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

## కొప్పవరం లిక్కర్ ఫ్యాక్టరీలో సిఐడి సోదాలు

**గత ప్రభుత్వం అవినీతి ఆరోపణలే కారణం**

**అనపర్తి అక్టోబర్ 22 సూర్య న్యూస్** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం కొప్పవరం శివారులో ఉన్న డిటిహెచ్ ఆల్ట్రో ఎంటర్ ప్రైవేట్ లిమిటెడ్



ఫ్యాక్టరీలో సిఐడి డి.ఎస్పి భూపాల్ ఆధ్వర్యంలో సిఐడి, ఎక్సైంజ్ శాఖ అధికారులు కలిసి సోదాలు నిర్వహించారు. గత ఐదు సంవత్సరంలలో లిక్కర్ వ్యవహారంలో అవినీతి జరిగిందనే ఆరోపణపై కూటమి ప్రభుత్వం సీరియస్ గా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో అనేక లిక్కర్ ఫ్యాక్టరీలలో సిఐడి సోదాలు జరుగుతున్నాయి. గత ఐదు సంవత్సరముల నుండి జరిగిన లావాదేవీలు, ఫ్యాక్టరీ లైసెన్స్, మద్యం నాణ్యత తదితర అంశాలపై మంగళవారం సిఐడి, ఎక్సేంజ్ శాఖ అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించి పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో ఉన్నటువంటి లిక్కర్ ఫ్యాక్టరీలో కూడా సిఐడి అధికారులు సోదాలు నిర్వహించారు. ప్రధానంగా గత ఐదు సంవత్సరముల నుండి జరిపిన వ్యవహారంలో అవినీతి జరిగిందా అన్న అంశంపై విచారణ కొనసాగుతోంది. అవినీతి జరిగినట్లయితే ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### జర్నలిస్టు వరమోహన్ సేవలు

## నిరుపమానం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఆంధ్రభూమి దినపత్రికలో సుదీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసిన పరుచూరి వారి మోహన్ కుమార్ ( బాబీ ) సమాజానికి చేసిన సేవలు నిరుపమానమని పలువురు వక్తలు




కొనియాడారు. మంగళవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ లోని అంబేద్కర్ గ్రంథాలయంలో జరిగిన వరమోహన్ కుమార్ 44వ జయంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు యలవర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో జర్నలిస్టులది కీలక పాత్ర అని అంకితభావంతో పనిచేసే జర్నలిస్టులకు ప్రజాధరణ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోను ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు తెలియపరచడంలో మీడియా కీలకంగా మీడియాలో జర్నలిస్ట్ పనిచేసే వారు మరింత కీలకమన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంత జర్నలిస్టులు ఒక సంఘం ఏర్పడితే తదుపరి వారు నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఇస్తానని తెలిపారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు షేక్ మౌలాలి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచేది జర్నలిస్టులేనని వారి సేవలను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు దారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల మధ్య ఐక్యత ఎంతో అవసరమని ఈ ప్రాంత జర్నలిస్టులు అందరూ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ లో చేరితే ఆ యూనియన్ కు అనుబంధంగా ఈ ప్రాంతానికి ప్రత్యేక విభాగం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుని జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుగా వరమోహన్ ఈ ప్రాంత సమస్యల పరిష్కారం లో చూపిన చొరవ అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో వరమోహన్ ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ భూక్యా రమేష్ కుప్పం బాలాజీ, సీనియర్ జర్నలిస్టులు పి శిఖామణి, ఎంహెచ్ చక్రవర్తి బెజవాడ న్యూస్ బి టీవీ సీఈఓ కేశవరపు వెంకటేశ్వరరావు కామళ్ళ శ్రీనివాస్, దుర్గా ప్రసాద్ రత్న కిషోర్ రాఘవ సురేష్ సాయి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గప్ చుప్ గా పొలం పిలుస్తుంది

**పూర్తి స్థాయిలో హాజరు కాని రైతులు...నిరూపయోగంగా ముగిసిన కార్యక్రమం**


**జీలుగుమిల్లి అక్టోబర్ 22 సూర్య న్యూస్** రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం జీలుగుమిల్లి



మండలం తాటియాకులగూడెం గ్రామ పంచాయతీ లో పూర్తి స్థాయిలో రైతులు రాకుండా నిర్వహించడంతో ఈ కార్యక్రమం నిరూపయోగంగా ముగిసింది. గ్రామంలో ఉన్న ప్రతి యొక్క రైతులతో కలిసి వ్యేవసాయా, ఉద్యనవన, సేంద్రియ అధికారులు అందరూ వారు పండిస్తున్న పంటల సాగు పై వస్తున్న కష్టాలను తెలుసుకుని వాటిని ఎలా నివరించలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ అధిక దిగుమతులు వచ్చేలా సలహాలు పలు చూచనలు తెలియపరుస్తారు. కాని గ్రామంలో ఉన్న రైతులు పూర్తి స్థాయిలో కార్యక్రమాన్ని రాకపోవడంతో తుతూ మాత్రంగా కొనసాగించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామంలోని కొంత మంది రైతులకు తెలియకపోవడంతో అసహనం వ్యక్తం చేసారు. ఇకనైన రైతులకు ఉపయోగపడే కార్యక్రమం ఏదైనా ఏర్పాటు చేస్తే ప్రతి రైతుకు తెలియపరచాలని ఆవేదన వేక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యేవసాయ, ఉద్యనవన, సేంద్రియ శాఖ అధికారులు పాల్గొన్నారు

# అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ 124వ జయంతి

**గోపాలపురం అక్టోబర్ 22 సూర్య న్యూస్** మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవించి అమరులైన యోధాగ్రేసులలో ఒకరు అష్ఫాఖుల్లాఖాన్. 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షాజహాన్‌పూర్‌లోని సంపన్న జవిరీందారి కుటుంబంలో అష్ఫాఖ్ జన్మించారు. తండ్రి షఫీఖుల్లాఖాన్. తల్లి మజహరున్నీసా బేగం. చిన్ననాటి నుండే స్వతంత్ర భావాలను సంతరించుకున్న ఆయన ప్రజల జీవన పరిస్థితుల విరీద దృష్టి సారించటంతో చదువు విరీద పెద్దగా శ్రద్ధచూపలేదు. తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న ఆయన మంచి ఉర్దూ కవిగా రూపొందారు. అష్ఫాఖుల్లా అబ్బీ రిచ్ మిషన్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి విద్యార్థిగా బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను నిరసిస్తూ కవితలు రాస్తూ పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను చిన్నతనంలోనే వ్యక్తంచేశారు. ఆ క్రమంలో 'హిందూస్తాన్ రిపబ్లికన్ ఆర్మీ' నాయకులు రాం ప్రసాద్ బిస్మిల్‌తో ఏర్పడిన పరిచయం ద్వారా విప్లవోద్యమంలో భాగస్వామి అయ్యారు. మతం కారణంగా ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ హిందూస్తాన్ రిపబ్లికన్ ఆర్మీలో అష్ఫాక్‌కు సభ్యత్వం ఇవ్వడానికి సంశయించినా చివరకు అంగీకరించక తప్పలేదు. ఆర్మీ సభ్యునిగా బిస్మిల్ నేతృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో చురుగ్గా అష్ఫాఖ్ పాల్గొన్నారు. బలమైన శత్రువును మాతృభూమి నుండి తరిమి కొట్టేందుకు ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా విప్లవకారుల కన్ను ప్రభుత్వపు ఖజానా విరీద పడింది. ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు పథకం తయారయ్యింది.



ఈ పథకం పట్ల తొలుత అష్ఫాఖ్ అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజనాను అపహరిస్తే ప్రభుత్వం విప్లవోద్యమం విరీద విరుచుకపడగలదని, ఆ కారణంగా బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలు కోలేనంత దెబ్బ తింటుందని హెచ్చరించారు. అయినా ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవంగల ఆయన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారు. ఆ పథకం ప్రకారంగా 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం విరీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను పది మంది సభ్యుల గల విప్లవకారుల దళం సాహసోపేతంగా కైవసం చేసుకుంది. ఈ పథకాన్ని అమలుపర్చటంలో క్రమశిక్షణ గల విప్లవకారునిగా అష్ఫాఖ్ తనదైన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటీష్ ప్రభుత్వం అష్ఫాఖ్ ఊహించినట్టే విప్లవకారుల విరీద విరుచుకపడటంతో అష్ఫాఖుల్లాతో పాటుగా ఆర్మీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. అష్ఫాఖుల్లా మాత్రం ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన ఒక మిత్రద్రోహి కారణంగా ఢిల్లీలో అరెస్టయ్యారు. ఆయనకు పలు ఆశలు చూపి, మత మనోభావాలను కూడా రెచ్చగొట్టి లొంగదీసు కోటానికి ప్రభుత్వం విఫల ప్రయత్నాలు చేసింది. చివరకు కాకోరి రైలు సంఘటన విచారణ ప్రారంభమ్కెంది. ఆ సమయంలో ఆర్మీ నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు కాకోరి రైలు సంఘటనకు తాను మాత్రమే పూర్తి బాధ్యుడనంటూ తన న్యాయవాది సలహాకు భిన్నంగా ఉన్నత న్యాయస్థానానికి అష్ఫాఖ్ రాతపూర్వకంగా తెలుపుకున్నారు. చివరకు ఆయనతోపాటు సహచర మిత్రులకు కూడా కోర్టు ఉరిశిక్షలు విధిస్తూ తీర్పునిచ్చింది. మాతృభూమి కోసం ప్రాణాలర్పించటం మహాద్భాగ్యమని ప్రకటించిన అష్ఫాఖ్‌ను 1927 డిసెంబరు 19న ఫైజాబాదు జైలులో ఉరితీశారు. ఈ సందర్భంగా 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి. నా హిందూస్థాన్‌కు స్వేచ్ఛ లభిస్తుంది చూడండి. చాలా త్వరగా బానిసత్వపు సంకెళ్లు తెగిపోతాయి' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో దేశ భవిష్యత్తును ప్రకటించిన అష్ఫాఖుల్లా ఖాన్ ఉరితాడును సంతోషంగా స్వీకరిస్తూ, తన వందేళ్ళ జీవితాన్ని 27 ఏళ్ళకే ముగించుకుని తరలి వెళ్ళిపోయారు.

### మిర్చి పంట సాగు తీరును పరిశీలించిన

## మల్యాల వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు

**మహబూబాబాద్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** బయ్యారం మండలంలోని సింగారం గ్రామంలో గంగావతి రాంబాబు మిర్చి తోటను గంగావతి భీముడు మొక్కజొన్న పంటను



కె వి కే మల్యాల వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్తలు మాలతి ,కె. క్రాంతి కుమార్ మంగళవారం రైతు పంట పొలాలను పరిశీలించి సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగహాన కల్పించారు. ఈ సంధర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ క్షేత్ర పర్యటన చేయడం జరిగినది. మిర్చి తోటలో వచ్చే నల్లి ,కింది ముడత, పై ముడత , మసిపేను నివారణకు ఏ ఏ ఫెస్టిసైడ్స్ వాడి నివారణ చర్యలు రైతులకు చెప్పడం జరిగినది. క్షేత్ర పర్యటనలో మండల వ్యవసాయ అధికారి రాంజీ,రైతులు బానోత్ శ్రీను గంగావత్ గోపాల్ .గంగావతి భీముడు వ్యవసాయ విస్తరణ అధికారి జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సుజన చౌదరి ఔదార్యం

**మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం**


**విజయవాడ అక్టోబర్ 22 సూర్య న్యూస్** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 49వ డివిజన్ పరిధిలోని ప్రయిజర్ పేట లో



మంగళవారం అనారోగ్యంతో మరణించిన కొండ ఇశ్రాయేలు 48 కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయినటువంటి కొండా ఇశ్రాయేలు రాడ్ బెండింగ్ పనిచేస్తూ అనారోగ్యానికి గురై చిన్న వయసులోనే మరణించాడని మట్టి ఖర్చుల నిమిత్తం సాయం అందజేయాలని 49వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ ఎమ్మెల్యే సుజన చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మంగళవారం మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్య కొండ రమణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రెసింగి కి రైతు సంఘం సత్కారం

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** మెగాసూపర్ బజార్ గా అభివృద్ధి చేయాలి దూసర్లపూడి రమణరాజు సూపర్ బజార్ చైర్మన్ గా ఎన్నికైన జనసేన రాష్ట్ర నాయకుడు



ప్రెసింగి ఆదినారాయణ ను ఆర్ టి సి కాంప్లెక్స్ రైతు బజార్ రైతు సంఘం సత్కరించింది. ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా రమణరాజు మాట్లాడుతూ దివంగత ఎస్ ఆర్ ఎం టి అధినేత కంటిపూడి వీర్రాజు చౌదరి హయాం లో అప్పటి తొలి చైర్మన్ యార్లగడ్డదశరథ రామారావు చేసిన కృషి సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మాణం నగర చరిత్రలో నిలిచిన అపూర్వ ఘట్టం కాగా ఇందుకు దోహదమయిన దివంగత లోక్ సభాపతి గంటి మోహన చంద్ర బాలయోగి మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతారామ మూర్తి సహకార సంస్థ చైర్మన్ ఆకాశం శ్రీరామచంద్ర మూర్తి తోడ్పాటు వలన సూపర్ బజార్ అగ్రగామిగా నిలిచిందన్నారు. మరల ప్రెసింగి ఆదినారాయణ హయాంలో పదవీ బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా అభివృద్ధికి మలుపుగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని మెగా సూపర్ బజార్ చేయాలని కోరారు. మెయిన్ రోడ్ కాంప్లెక్స్ లో మరో అదనపు అంతస్తు నిర్మించాలన్నారు. జిల్లా కేంద్రంలో మెగా సూపర్ బజార్ గా ప్రగతి మెట్లు సాధించా లని ఆకాంక్షించారు. డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం వున్నందున మెగా ప్రాజెక్ట్ నిర్మాణానికి శంఖు స్థాపన చేయించి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పదవీ బాధ్యతలు పొందాలన్నారు. ప్రెసింగి రాజకీయ జీవితంలో పదవుల కోసం ఆరాటం చూపకుండా పూర్వ కాంగ్రెస్ హయాంలో మల్లాడి స్వామి 1989లో రెండవసారి ఎమ్మెల్యే గా ఎన్నికవ్వడానికి మంత్రిగా చరిత్ర సాధించిన ఘనత వెనుక ఆయన అందించిన కృషి ఒక మైలురాయి కాగా 1999లో వనమాడి వేంకటేశ్వర రావు తొలి సారి ప్రవేశం చేసిన తెదేపా రాజకీయాల్లో అప్పటి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడానికి తనకున్న అనుభవంతో సంపూర్ణంగా దోహద పడిన తీరు నిఘంటువుగా నిలిచిందన్నారు. అదే కృషి అనుభవంతో పవన్ కళ్యాణ్ కు అండగా మొదటి అడుగు నుండి బాసటగా నిలిచిన కారణంగా కూటమి ప్రభుత్వం రావడానికి రాజకీయ శ్రేణుల్లో చైతన్యం రావడానికి కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో రైతు బజార్ సంఘం నాయకులు పాల్గొన్నారు. ప్రెసింగి మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం పాటుపడే పెద్దల సలహాలు సూచనలు స్వీకరించి పవన్ కళ్యాణ్ బొలిశెట్టి సత్య వనమాడి కొండబాబు పంతం నానాజీ, తంగెళ్ళ ఉదయ శ్రీని వాస్ సహకారంతో కూటమి ప్రతినిధుల ద్వారా సూపర్ బజార్ అభివృద్ధి ప్రణాళిక చేపడతామని పేర్కొన్నారు.

# సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలి

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఎమ్.ఎస్.ఎమ్.ఈ జిల్లా అధికారులతో సమావేశం...ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరు...ఎన్టీఆర్ జిల్లా జాబ్ క్యాలెండర్ 2024-25 రిలీజ్**

**విజయవాడ అక్టోబర్ 22 సూర్య న్యూస్** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ద్వారా ప్రజలకు అందించే స్కీమ్స్ పట్ల అవగాహన పెంచాలి. 'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంతో సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్ ను అభివృద్ధి చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ఎన్టీఆర్ జిల్లా అధికారులతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కూడా పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి జాబ్ క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్ విడుదల చేశారు. అనంతరం అధికారులతో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లోని జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అమలు జరుగుతున్న ఎమ్ఎస్ఎమ్.ఈ పథకాలపై, ముఖ్యంగా కేంద్ర పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ఎంఎస్ఎంఈ స్కీమ్స్ పై అవగాహన పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అవగాహన సదస్సులో ఎంఎస్ఎంఈ స్కీమ్స్ తీసుకుని




ఎంటర్ ప్రెన్యూర్స్ గా రాణిస్తున్న వారి సక్సెస్ స్టోరీస్ ప్రజలకు వివరించేలా చూడాలని సూచించారు. యూనిట్ ఎలా స్థాపించుకోవాలి. యూనిట్ లో తయారు చేసిన ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ ఎలా చేసుకోవాలి. ముఖ్యంగా బ్యాంక్ రుణం ఎలా తీసుకోవాలి,తిరిగి ఎలా చెల్లించాలనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెలలో విజయవాడ నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అధికారులకి చెప్పారు. అలాగే అధికారులు సెంట్రల్ స్కీమ్ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలను ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. గ్రామీణ నిరుద్యోగ యువత (18-35 సంవత్సరాలు) కి మార్కెట్ ఆధారిత నైపుణ్య అభివృద్ధి ప్రోగ్రామ్‌లలో ఎంతమంది యువతకు శిక్షణ ఇచ్చారు.. శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు చూపించటం జరిగిందనే వివరాలు ఎంపి కేశినేని శివనాథ్



అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు తన వంతు సహకారం అందిస్తానని అధికారులకి ఎంపి కేశినేని శివనాథ్ చెప్పటం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ కె.వై.ఐ.సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రీప్, ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ , ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఎన్.ఎస్.ఐ.సి కిరణ్ , జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ ఇండిస్ట్రియల్ సెంటర్ సాంబయ్య, ఎన్టీఆర్ జిల్లా ఎల్.డి.ఎమ్. ప్రియాంక, డిస్ట్రిక్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ విక్టర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఏ.పి.ఎస్. ఎస్.డి.సి, పి ఎ.డి.ఎస్.పి.వో .దుర్గా ప్రసాద్, ఏ.పి.ఎస్. ఎస్.డి.సి డిపివో ఏ.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెలుతున్న మహిళా పోలీసుకు సన్మానం

**హొళగుంద అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సచివాలయం నందు మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న ధనలక్ష్మి నంద్యాల జిల్లా అంబాపురం గ్రామ సచివాలయం కు బదిలీ కావటంతో ఆమెకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మహిళా పోలీసు ధనలక్ష్మికి యువ నేత ఎస్కే గిరి, ప్రధానోపాధ్యాయులు విజయమ్మ తదితరులు ఆమెకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీ అన్నది సర్వసాధారణమని అయితే వారు పని చేస్తున్న గ్రామంలో వారు పని చేస్తున్న సమయంలో గ్రామస్తులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉండి వారి మన్ననలు పొందటం విధి నిర్వహణలో వారు చేసిన సేవకు అది నిదర్శనంగా మారాలని అన్నారు. అలాగే మహిళా పోలీసు ధనలక్ష్మి మరిన్ని ఉద్యోగ పదోన్నతులు పొంది, అందరి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటేష్, సచివాలయం సిబ్బంది కుశా నాయక్ శివ శీను ఎంఎల్హెచ్పి నీరజ, ఇందిరమ్మ, లేపాక్షి, తదితరులు పాల్గొన్నారు.





## సాధ్యమైనంతమేర శరవేగంగా ప్రజా సమస్యలు పరిష్కారం

**మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ లో జనవాణి కార్యక్రమంలో**

**రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**రాజానగరం అక్టోబర్ 22 సూర్య న్యూస్** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సదుద్దేశంతో "జనవాణి" అనే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా అమరావతిలో నేడు రాజానగరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నాయకులు, అధికారులతో కలిసి ఈ "జనవాణి" కార్యక్రమంలో పాలొన్నారు. ఈ జనవాణి వేదిక ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రజలు ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా అర్జీ రూపంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకి అందజేయడం జరిగింది. కొన్ని సమస్యలకు సంబంధిత అధికారులతో అక్కడే మాట్లాడి సాధ్యమైనంతమేర అక్కడే సమస్యను పరిష్కరిస్తున్నారు.





**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కాలనీలో**

## బట్టలు కిట్లు పంపిణీ

**కావలి అక్టోబర్ 22 సూర్య న్యూస్** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కాలనీలో బట్టలు కిట్లు పంపిణీ.కావలి పట్టణ దివ్యాంగుల కాలనీ లో రాత్రి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కాలనీలో 30 మంది దివ్యాంగులకు నాయకుడు మండవ వెంకటరావు విన్నపం మేరకు కాలనీలో నిండుగా నీరు చేరుట వలన ఇబ్బంది పడుతున్నము నిత్యవసర సరకులు లేక ఏదైనా సహాయం చేయండి అని అడగగా వారు వెంటనే స్పందించి షుమారు ఒక వేయి రూపాయలు విలువ కలిగిన కిట్టు అందులో ఒక చీర,ఒక లుంగీ ఒక టవల్ అందించటం జరిగినది. ఎప్పుడైనా విపత్కర పరిస్థితుల్లో మేము మీకు సహాయం చేయటం వెనకాడమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ స్వర్ణలత, డాక్టర్ మాధవరెడ్డి, కె.గోపికృష్ణ,ఎన్.రవికుమార్ మాట్లడరు,ఎన్ వి ప్రసాద్ ,నరపరెడ్డి పాల్గొన్నారు.





**రూరల్ లో గ్రామ స్వరాజ్యం వైపు**

## కూటమి ప్రభుత్వం అడుగులు

**పల్లె పండుగతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి**

**బొమ్మూరు, రాజవోలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** రాజమండ్రి రూరల్ లో గ్రామ స్వరాజ్యం వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల అభివృద్ధి కూటమి



ప్రభుత్వ లక్ష్యమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలు పురస్కరించుకుని ఈరోజు బొమ్మూరు, రాజవోలు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఈరోజు బొమ్మూరు గ్రామంలో వీరభద్రరావు కాలనీ నందు 1కోటి రూపాయల రోడ్లు, డ్రైన్లు పనులను మరియు రాజవోలు గ్రామంలో 55 లక్షల రూపాయల రోడ్లు మరియు డ్రైన్లు పనులను మొదలు పెడుతున్నామని తెలిపారు. వీరభద్ర కాలనీ నందు స్థానిక మహిళలు కరెంటు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, వాటిపై స్పందించిన ఎమ్మెల్యే డి.బ్లాక్ నుండి వీరభద్రరావు కాలనీ వరకు నూతన లైను ఏర్పాటు చేసి కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజవోలు గ్రామంలో బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ పనులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. . మండల తె.దే.పా నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ డి ఈ ఓ క్రిష్టప్ప పై చర్యలు తీసుకోవాలి

**డిప్యూటీ డిఈఓ ఆఫీసుకు రెగ్యులర్ సీసీ ని ఏర్పాటు చేయాలి**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని డిప్యూటీ డిఈఓ కార్యాలయం నందు ప్రొద్దుటూరు డిప్యూటీ డి ఈ ఓ గా పనిచేస్తున్న క్రిష్టప్ప పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ డిప్యూటీ డి ఈ ఓ విధి నిర్వహణలో పూర్తిస్థాయి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆఫీసు నందు ప్రతిరోజు విధులకు దుమ్మా కొడుతున్నాడని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏదైనా సమస్యల కోసం ఫోన్ చేసిన ఆయన తీయని పరిస్థితి ఉందని సరైన సమాధానం ఇవ్వడని మేము ఫోన్ చేస్తే నేను ఎత్తనని నాకు మీ నాయకులతో అవసరం లేదని నా పై అధికారులకు ఏమైనా ఫిర్యాదు చేసుకోండి అని సమాధానం ఇవ్వడం జరుగుతోంది విద్యార్థి సంఘాలుగా మేము సమాచార హక్కు చట్టం కింద ఆయన పరిధిలోని 18 మండలాలకు సంబంధించి పులివెందుల మండలంలోని అంకాలమ్మ పేట హెచ్ఎం చిట్టిబాబు బీసీ కులానికి చెందిన వ్యక్తి అయితే ఎస్టీ ఎరుకల కులానికి చెందిన వ్యక్తిగా ఫైర్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం పొంది అనతి కాలంలోనే ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో హెచ్ఎం గా అక్రమ మార్గంలో విధులు నిర్వహించడం జరుగుతుందని ఆయన భోగస్ సర్టిఫికెట్లు తో ఉద్యోగం పొంది ఉన్నాడని






ఆయన పైన చర్యలు తీసుకోండి అని డిప్యూటీ డి ఈ ఓ ని కోరితే ఆయన చర్యలు తీసుకోకుండా చిట్టి బాబు కి వత్తాసు పాడుతూ ఆయన అక్రమానికి ఆయన ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న విధానానికి మద్దతు పలకడం జరుగుతోంది అలాగే ప్రొద్దుటూరు డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి అనేకమంది ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు వస్తూ ఉంటారు వారి పనులు కూడా చేయడంలో డిప్యూటీ డి ఓ పూర్తిగా విఫలం చెందారు ఇక్కడ సీసీగా పనిచేస్తున్న నిత్య నూతన్ రెడ్డి రెండు సంవత్సరాలు సెలవు తీసుకున్నారు. రెగ్యులర్ సీసీను ఏర్పాటు చేయాలని డిప్యూటీ డీఈవో అవినీతి అక్రమాలపై విజిలెన్స్ వారితో ఏసీబీ తో సిబిసిఐడితో విచారణ చేయాలని మదనపల్లిలో కూడా ఇలాగే అవినీతిక్రమాలు చేయడం జరిగిందని ప్రతి ఫైలుకు ఒక రేటు పెట్టి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ దగ్గర నుండి వేలాది రూపాయలు డబ్బులు దండుకోవడం జరిగిందని అలాగే పట్టణంలో కూడా ఈయన అవినీతి పెచ్చు మీరిందని విద్యార్థి సంఘాలుగా తెలియజేస్తా ఉన్నాం. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను జిల్లా విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక ప్రొద్దుటూరు కార్యాలయంలోని తాహసిల్దార్ గంగయ్య కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎస్వైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బయన్న ,శీను, ఏపీ ఎమ్మార్పీఎస్ (బ్రహ్మయ్య వర్గం) జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ ముల్లపాకు ప్రతాపరెడ్డి ,ఎస్టీ ఎరుకల సంఘం నాయకులు సురసుర శివ శంకర్, రాగల రమణయ్య ఏపీ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు జేస్తాది భాస్కర్ ,సామేలు మాల ,చలపతిరావు మాల, బాబు ,బెనర్జీ ,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**వన్ టౌన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసులో**

## సమాచారాన్ని తెలియజేసిన ఆటో డ్రైవర్

**జిల్లా ఎస్పీ శాలువా కప్పి ఘనంగా సత్కారం**



**రాజమహేంద్రవరం(సిటీ ) అక్టోబర్ 22 సూర్య న్యూస్** రాజమండ్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసులో సరైన సమాచారాన్ని జిల్లా పోలీస్ వారికి సరైన సమయంలో అందించి, బాలికలను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడంలో ఎంతగానో సహాయపడిన దేవరపల్లికి చెందిన కోటేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ ను జిల్లా ఎస్పీ పిలిపించి ప్రత్యేకంగా అభినందించి,సాలువ కప్పి ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఆటో డ్రైవర్ను అందరూ స్పూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా తమ వంతుగా వారికి తెలిసిన సమాచారాన్ని జిల్లా పోలీసు వారికి అందించి, సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేసినారు.

**వేములపాడు ప్రాథమిక పాఠశాలకు**

## ఉచితంగా పుస్తకాలు పంపిణీ



**యాడికి అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలోని రాయల చెరువు లో గ్రామము లొగల మాదాల సంజీవరాయుడు కుమారుడు. మాదాల నవీన్ కుమార్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల, వేములపాడు యందు చదివే విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ చేసే నోటు పుస్తకాలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున విద్యార్థిని విద్యార్థులు వేములపాడు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు..

**కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలకు**

## బ్యాంకర్లు సహకరించాలి

**నెల్లూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం పేదల భద్రత కోసం అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లో ని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాన్య ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా వంటి జన సురక్ష బీమా పథకాల పై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు ఈ అవగాహన సదస్సులను ముమ్మరంగా నిర్వహించాలన్నారు. అన్ని బ్యాంకుల పరిధిలో ఖాతాదారులకు ఈ పథకాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ సమాచారాన్ని అందరికి తెలియజేసి సదస్సులకు వచ్చేలా చూడాలన్నారు. ఈ సదస్సుల్లో ఖాతాదారుల పేర్లను నమోదు చేసి అర్హులందరి కి ప్రధానమంత్రి బీమా పథకాల ప్రయోజనాన్ని అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మెప్మా పిడి, జిల్లా పంచాయతీ అధికారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఈ సదస్సులకు వచ్చే వారిలో మత్స్యకారులను ఎంపిక చేసి వారికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకురావాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమాకు సంవత్సరానికి రూ.20 లు చెల్లిస్తే 2 లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా కు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు ఎటువంటి మరణం సంభవించినా రూ.2 లక్షలు కేంద్రప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. బ్యాంకర్లు అందరూ కూడా సమష్టిగా పనిచేసి ఈ పథకాలను సామాన్యులకు చేరువ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, వివిధ శాఖల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



**తక్షణమే హంద్రీనీవా కాలువ**

## గండిని పూడ్చండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**

**సోమందేపల్లి అక్టోబర్ 22 సూర్య న్యూస్** : సోమందేపల్లిలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు పడిన గండిన తక్షణమే పూడ్చాలని నీటిపారుదల శాఖాధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత ఆదేశించారు. సోమవారం కురిసిన భారీ వర్షాలకు సోమందేపల్లి మండలం మంచేపల్లి గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువకు మంగళవారం గండి పడింది, విషయం తెలుసుకున్న మంత్రి సవిత,హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం అమరావతి నుంచి ఫోన్లో మాట్లాడారు. తక్షణమే కాలువ గండి పూడ్చి నీరు వృథాను అడ్డుకోవాలని ఆదేశించారు. పంట నష్టం జరగలేదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వరద నీరంతా పందిపర్తి చెరువు, మంచేపల్లి చెరువుల్లోకి చేరుతోందని వెల్లడించారు. మంచేపల్లి చెరువులో ఇప్పటికే వంద శాతం నీరు చేరిందన్నారు. ఆ చెరువు నిండిన తరవాత పక్కనున్న ఈదుల బళాపురం చెరువులోని వరదనీరు వెళ్లనుందని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాలని, తక్షణమే గండి పూడ్చి,నీటి వృథాను అరికట్టాలని ఆదేశించారు. హంద్రీనీవా నీరు చేరుతున్న చెరువు కట్టలను కూడా బలోపేతం చేయాలని మంత్రి సవిత సూచించారు. రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు.

# రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**నెల్లూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** నెల్లూరు, వ్యవసాయ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైతుల భూములకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులు పండించే పంటలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర కంపెనీలతో అనుసంధానం చేసుకుని వారికి చేరువ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు రైతుల భూములకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు.



జిల్లాలో ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి అవసరమైన ఇన్ ఫుట్ సబ్సిడీని పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ క్రాప్ కల్టివేషన్ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలను నిల్వ చేసుకోవడానికి కలెక్షన్ సెంటర్లను,రైపనింగ్ సెంటర్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు పశువుల షెడ్లను మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి ,జిల్లామార్కెటింగ్ శాఖ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ షాప్ వైద్యం.. ఎంతవరకు నయం..?

## పుట్టగొడుగుల్లా మెడికల్ షాప్...!

**డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడిసిన్ అమ్మకాలు...నో రూల్స్... ఓన్లీ సేల్స్..!!**

**మందుల షాపుల్లో కానరాని ఫార్మసిస్టులు....?**

**కొరవడిన ఔషధ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ ?**

**ప్యాపిలి అక్టోబర్ 22 సూర్య న్యూస్** ప్రతి షాప్ లో బి – ఫార్మసీ లేదా డీ – ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ క్వాలిఫికేషన్ చేసిన వారు మాత్రమే మెడికల్ షాప్ నిర్వహించాలి.






డాక్టర్ రిసిప్ట్ లేకపోయినా సరే మీకు అవసరమైన మందులను ఇచ్చేస్తున్నారు. పైగా మీకున్న సమస్యను మెడికల్ దుకాణం సిబ్బందికి చెబితే చాలు ఏ మందులు వేసుకోవాలో, రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. ప్యాపిలి పట్టణంలోని కొన్ని మెడికల్ దుకాణాల్లో యథేచ్ఛగా సాగుతోంది. ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు లేని ఈ నేపథ్యంలో... మెడికల్ షాపు వైద్యం.. ఎంత వరకు నయమో.... ఓసారి గమనిద్దాం... నిజానికి ఏ మందులకైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే,మెడికల్ షాపుల నిర్వాహకులు మందులను ఇవ్వాలి. ఈ నిబంధనను ఏ ఒక్క మెడికల్ షాపు నిర్వాహకుడు పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ, అతని తాలుకు వ్యక్తిగాని వచ్చి ఫలానా మందులు కావాలంటే ప్రిస్క్రిప్షన్ లేకున్నా ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, అబార్షన్, డయాబెటిక్, బీపీ, స్లీపింగ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర రకాల మందులను డాక్టర్ రిసిప్ట్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఇందులో హైడోస్, లోడోస్ ఉంటాయి. రోగ తీవ్రత, వయసును బట్టి డాక్టర్లు డోసులను నిర్ణయిస్తారు. రిసిప్ట్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకే ఇవ్వాలి. ఆ తర్వాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే ఇవ్వకూడదు. కాలపరిమితి దాటిన మందులు, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. రోగి అడిగిన మందు లేకపోతే దానికి బదులుగా మరో కంపెనీకి చెందిన మందులను నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేనివారు మందులను విక్రయిస్తుండడం, కాలం చెల్లిన మందుల గురించి పట్టించుకోకుండా, వాటినే రోగులకు ఇస్తున్నారు. కాలం చెల్లిన మందులు వేసుకున్న వారికి వ్యాధి తగ్గకపోగా, కొత్త వ్యాధులు వస్తున్నాయి. దీంతో పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మందుల దుకాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ నిత్యం తనిఖీ చేస్తూ, ఆయా దుకాణాలకు లైసెన్సు ఉందా? సర్టిఫికెట్ ఉన్న ఫార్మసిస్టు దుకాణం నిర్వహిస్తున్నారా అనే విషయాలతోపాటు, కాలం చెల్లిన మందుల విక్రయాలు జరుపుతున్నారా? అనే దానిపై ఇకనైనా అధికారులు దృష్టి సారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనికి అనుగుణంగా పట్టణంలోని ఆర్ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాప్ లు నిర్వహిస్తూ "ఎంబిబిఎస్" వద్దు... "ఆర్ఎంపీలు" ఉంటే చాలు అన్న రీతిలో వ్యవరిస్తున్నారని ప్రజలు చర్చిస్తున్నారు.

## రైతులు సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలి

**వ్యవసాయ అధికారి రాజారావు**

**గోపాలపురం అక్టోబర్ 22 సూర్య న్యూస్** రైతులు సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా వృద్ధి చెందాలని, మండల వ్యవసాయ అధికారి బి. రాజారావు మంగళవారం మండలలోని పొలం పిలుస్తుంది కార్యక్రమం జగన్నాథపురం ,కరిచర్లగూడెం గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన




టువంటి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , సర్పంచ్ అన్సర్ భాషా, ఎంపీటీసీ కనక దుర్గ, వేముల నాగరాజు, పటాన్ భాష, పసుమర్తి గంగాధర్ ,ఈర్పిన సుబ్రహ్మణ్యం, వేములపాటి సచ్చిదానంద, వివేకానంద. పశు సంవర్ధక శాఖ డాక్టర్ ధరిన్ బాబు, ఉద్యాన విస్తరణాధికారి వివేక్, వీ ఏ ఏ మాల్కిన్ విహెచ్ఎ మేరి సుజాత, ప్రజ్ఞ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దుర్గాదేవి, మార్కెట్ యార్డ్ సిబ్బంది గణేష్ రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

**రాజమండ్రి-విశాఖపట్నం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం**

**సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 22 సూర్య న్యూస్** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి





శ్రీనివాస్ (వాసు) అన్నారు.మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు రాజమండ్రి – విశాఖపట్నం నూతన బస్సు సర్వీస్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థ అంటే ఒక నమ్మకమని, ప్రజలను తమ యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకువెళ్లే వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఆర్టీసీ అని తెలియజేశారు.ఆర్టీసీ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు తమ సేవలను విస్తరిస్తూ ప్రయాణికుల ప్రయాణికుల మన్ననలు పొందుతూ ముందుకెళుతుందన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఆర్టీసీ కార్యాచరణను కొనసాగిస్తూ ముందుకు వెళుతూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తమ బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికీ ఉచిత ఇసుక పాలసీని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి బాబీ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్య వైఖరి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్సేంజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. అక్కడ 1/70, పీసాచట్టాలు అమలులో ఉన్నాయని ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలో ప్రతి మారుమూల ప్రాంతంలో బెల్ట్ షాపుల ద్వారా నిర్లక్ష్యరాసులైన అమాయక గిరిజనుల వద్ద నుంచి సుమారు వంద రూపాయలు అధికంగా తీసుకుంటూ మారుమూల గ్రామంలో సైతం అర్ధరాత్రి సమయంలో కూడా మద్యం దొరకడం వలన గ్రామ ప్రజలు ప్రధానంగా ఈ యువకులు అధికంగా పద్యానికి బానిసలు అవుతున్నారని ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రధాన పట్టణమైన సుజాతనగర్ కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు బయ్యారం టేకులపల్లి మణుగూరు అశ్వాపురం భద్రాచలం బూర్గంపాడు అశ్వరావుపేట మరియు చంద్రకాండ జూలూరుపాడు మొదలైన పట్టణాలు మరియు పరిసర ప్రాంత ప్రజలు మద్యానికి బానిసలు అవుతున్నారు అదేవిధంగా దీనికి కారణం జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మరియు మండల స్థాయి ఎక్సైజ్ అధికారులు సిండికేట్ గా ఏర్పడినటువంటి మద్యం దళారులతో కుమ్మక్కై ఏజెన్సీ ప్రాంతంలో విచ్చల విడి ఇష్ట



రాజ్యంగా హైవే రోడ్డు ప్రక్కన గుడి మసీద్ చర్చ్ ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయం పక్కన మద్యం షాపులు ఏర్పాటు చేసి ఎమ్మార్పీ ధరల కంటే క్వార్టర్ సుమారు 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు అదేవిధంగా జిల్లాలో అక్కడ కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారని అనేక ఆరోపణ ఉన్నాయి జిల్లాలో అనేక ప్రాంతంలో మద్యం షాపులకు ప్రక్కన అనుమతులు లేని పర్మిట్ రూమ్ ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు గురి చేస్తున్నారు దానితోపాటు ప్రధానంగా సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలని ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారు ఎక్సైజ్ సూపర్డెంట్ బాధ్యతలు చేపట్టి నేటికీ ఏ ఒక్క బినామీ పేర్లతో ఉన్న మద్యం షాపుని గుర్తించి చర్యలు తీసుకోకుండా జిల్లాలో సిండికేట్ దళారులు సుమారు 200 కోట్ల రూపాయలు దోచుకుంటున్న వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమై చెందారు అని ప్రధాన ఆరోపణలు ఉన్నాయి.కావున విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు అమ్మాయి మంచిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఎంపిటిసి జనరల్ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి భద్రం,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర సెక్రటరీ, బట్టు క్రాంతి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయదారులకు నిబంధనలు తప్పనిసరి

**ఎస్సై బాల నరసింహులు**

**హొళగుంద అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాలను విక్రయించే వారు తప్పనిసరిగా నిబంధనలకు లోబడి పర్మిషన్లను తీసుకోవాలని ఎస్ఐ బాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ బాణాల షాపుల యజమానులు నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే టపాసుల విక్రయం కోసం తప్పనిసరిగా ఫైర్ సిబ్బంది సూచించే నియమ నిబంధనలకు లోబడి పర్మిషన్లను తీసుకొని టపాసులను విక్రయించాలని సూచించారు. అలాగే టపాసులను జనావాసాలకు దూరంగా ఉంచి విక్రయించాలని, పండుగ సందర్భంగా టపాసులను కాల్చే ప్రజలు మహిళలు చిన్నారులు సైతం వాళ్ళ జాగ్రత్తలను పాటించి గడ్డివాములకు, పూరి గుడిసెలకు దూరంగా మరియు ఇతర జాగ్రత్తలు పాటించి టపాసులను కాల్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## నకిలీ కలుపు మందుతో రైతు పంట నష్టం

**హనుమాన్ ఫర్టిలైజర్స్ షాప్ నిర్వాహకం**

**పంటనష్టంతో రైతు కన్నీరుమున్నీరుతో ఆవేదన**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ ఫర్టిలైజర్స్ లో కలుపు మొక్కల నివారణ కోసం దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి






చెందిన శ్రీహరి అనే రైతుమందులు కొనుగోలు చేశాడు.పంట పొలంలో పెరిగిన కలుపు మొక్కల నివారణ కోసం పిచికారి చేసిన అనంతరం కలుపు మొక్కలతో పాటు ఏపుగా పెరిగిన పంట పొలం కూడా వాడు పట్టి నిలువునా ఎండింది. దీనికి నకిలీ కలుపు మందే కారణమని భావించిన రైతు స్థానికులతో కలిసి సదరు ఫర్టిలైజర్ షాప్ ముందు ఆందోళన దిగాడు.మొత్తం ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తే నకిలీ కలుపు మందుతో మూడు ఎకరాల పంట నాశనమైందని ఆవేదన వ్యక్తం చేసాడు. అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని రైతు కోరాడు.

## కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి దేవీ భారీ అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వ హిందు అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళం

**కోరుకొండ అక్టోబర్ 22 సూర్య న్యూస్** నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కోరుకొండ తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు, ప్రజలు తరలివచ్చి



అన్న సమారాధనలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళం ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. సుమారు 5 వేల మంది కి అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, ఆలయ కమిటీ సభ్యులు నీరుకొండ బాబ్జి,పచ్చారి వెంకట రమణ, కానుబుజ్జి. సూర్యచంద్రం, నల్లమిల్లి సత్తి బాబు, కలచర్ల శ్రీను, తెలగంశెట్టి శివ కుమార్,ఆలయ సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవదుర్గ ఆలయంలో... శతచండీ యాగం ప్రారంభించుట

**తాళ్ళపూడి అక్టోబర్ 22 సూర్య న్యూస్** తాళ్లపూడి మండల కేంద్రంలో వెంచేసియున్న శ్రీ నవదుర్గ సహిత కనకదుర్గ ఆలయంలో ఎంతో ఘనంగా చేపట్టిన శత చండీ యాగం,మహాకుంభాభిషేక ఉత్సవానికి సోమవారం నుండి శ్రీకారం చుట్టారు.దీని కోసం ప్రత్యేక రీతిన నిర్మించిన యాగ శాలలో అమ్మవార్ని అలంకరించి, ముగ్గులతో తీర్చి దిద్దారు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం శ్రీ




సిద్దేశ్వర శ్రీ శివాచార్య కార్తికేయ నిర్వహణలో యాగ శాల ప్రవేశం, గణపతి, గోపూజ, పుణ్యాహవచనం కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నీలి కుటుంబీకులు, భక్తులు పాల్గొన్నారు మరియు ఈ రోజు సాయంత్రం 4 గంటలకు ఉదకశాంతి ని నిర్వహించి 108 దంపతులచే శత చండీ హెూమం ప్రారంభించటం మరియు గరికిపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం 6 గంటలకు ప్రారంభమైనది ఈ సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన యస్.జి.యఫ్ అండర్– 17 ఫెన్సింగ్ క్రీడలు

**జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు పేరు తీసుకురావాలి...నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల టౌన్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడలు నేటితో విజయవంతంగా ముగి సాయి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , గురురాజా బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మౌలాలి రెడ్డి,





ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ రామాంజ నేయులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, సీనియర్ రిపోర్టర్ మరియు కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, హుస్సేన్, రగ్బీ సౌత్ ఇండియా అబ్జర్వర్ వికాస్,నోయల్, డా.సకారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎంపికైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు జమ్మూ కాశ్మీర్లో జరిగేటటువంటి జాతీయ స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి– విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులు ఇప్పి , షాబర్,ఫాయిల్ విభాగాల్లో టీమ్ ఈవెంట్లలో, వ్యక్తిగత ఈవెంట్లలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు. జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు.ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల విజయవంతానికి సహకరించిన, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారికి, జిల్లా విద్యాశాఖ వారికి, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వారికి, మున్సిపాలిటీ వారికి, పోలీసు శాఖ వారికి , ఆరోగ్య సిబ్బందికి,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి,వ్యాయామ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ అబ్జర్వర్ రాఘవేంద్ర, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి నంద్యాల జిల్లా కార్యదర్శి దండే నాగరాజు ఏ.పీ.పీ.ఈ.టి అండ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్, లక్ష్మణ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు సోలమన్, రాజశేఖర్,వెంకటేష్, సుంకన్న, నాగరాజు, ఓబులేసు, చంద్ర, విజయా మణి, కవిత, ప్రసన్న, రేణుక, శశికళ, భారతి, ఆశాజ్యోతి, రాణెమ్మ, శివమ్మ ,భూషమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పీఎంశ్రీ పాఠశాలల్లో నిర్దేశించిన 21 రకాల

# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**కెమిస్ట్రీ ల్యాబ్ లు,ఆట స్థలాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**52 పీఎంశ్రీ పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్స్ పని తీరుపై నివేదిక ఇవ్వాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశాలు**

**ప్లే గ్రౌండ్,ఫర్నిచర్ లేని పాఠశాలల వివరాలను సమర్పించండి**

**10వ తరగతి విద్యార్థులకు వర్చువల్ తరగతుల బోధనకు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 22 సూర్య న్యూస్** : పీఎంశ్రీ పాఠశాలల్లో నిర్దేశించిన 21 రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అంశంపై మండల విద్యాశాఖ అధికారులు,స్కూల్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ప్రోగ్రాం కింద ఫేజ్ -1 %ల%2 లో 52 పాఠశాలలను గుర్తించడం జరిగిందన్నారు.. ఫేజ్ -1 కింద రూ.1.24 కోట్లతో 8 కెమిస్ట్రీ ల్యాబ్ లు, 29 పాఠశాలల్లో 1.45 కోట్లతో ప్లే ఫీల్డ్ లను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పూర్తయిన పనులకు వెంటనే బిల్స్ అప్లోడ్ చేయాలని ఏపీడబ్ల్యీడిసి ఇంజనీర్లను ఆదేశించారు.ఫేజ్ -2 కింద కూడా పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే నిర్దేశించిన విధంగా 52 పాఠశాలల్లో త్రాగునీరు, టాయిలెట్లు,ఫర్నిచర్,ఇంటర్నెట్,ల్యాబ్ తదితర 21 రకాల వసతులు తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను ఒక యాప్ ద్వారా సేకరించి తనకు పంపాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.52 పీఎంశ్రీ పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్స్ పని తీరుపై కలెక్టర్ హెడ్మాస్టర్లను ఆరా తీశారు.కౌతాళం, పెద్దకడుబూరు, వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో త్రాగునీటి సమస్య ఉందని,ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.52 పీఎంశ్రీ పాఠశాలల్లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ల పనితీరుపై ఏ ఈ లు వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు.అలాగే ఫర్నిచర్ లేని పాఠశాలల వివరాలను సమర్పించాలని హెడ్ మాస్టర్ లను ఆదేశించారు.ప్లే గ్రౌండ్ లేని పాఠశాలల హెడ్ మాస్టర్లు సంబంధిత ఆర్డీవోలు,సబ్ కలెక్టర్లకు సమస్యకు ప్రతిపాదనలను ఇవ్వాలని, ప్రభుత్వ భూమిని గుర్తించి ఆట స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే ఎనర్జీస్ కింద చేయగలిగిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు.అలాగే జిల్లా పరిషత్ పాఠశాలల్లో జిల్లా పరిషత్ నుండి చేయగలిగిన పనులను చేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు.10వ తరగతిలో ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.డిసెంబర్ లోపు సిలబస్ అంతా పూర్తి చేసి, జనవరి నుండి పరీక్ష లను దృష్టిలో పెట్టుకొని, ఆ దిశగా ముఖ్యమైన ప్రశ్నలు, సమాధానాలను విద్యార్థులకు నేర్పించే విధంగా చర్యకు తీసుకోవాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థుల కోసం త్వరలో సెంట్రల్ బేస్డ్ వర్చువల్ తరగతుల బోధనకు చర్యలు తీసుకుంటున్నామని, బాగా బోధించే వారు, ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.ఆ దిశగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించాలని డీఈవో కు సూచించారు.పాఠశాలల్లో బాగా రూపొందించిన టీచింగ్,లెర్నింగ్ మెటీరియల్ ను, బోధనా పద్ధతులను అందరికీ ఉపయోగపడే విధంగా షేర్ చేసుకోవాలని, అందుకోసం వాట్సప్ గ్రూప్ లను క్రియేట్ చేయాలని డీఈవో ను ఆదేశించారు.సమావేశంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్, చల్లా కళ్యాణి, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# 8లక్షలు విలువ గల ఎర్ర చందనం స్వాధీనం

**చామల రేంజ్ అటవీ శాఖఅధికారి వెంకటరమణ**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 22 సూర్య న్యూస్** భాకారాపేట చామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణ కు ముందస్తు గా అందిన సమాచారం మేరకు అప్రమత్తమైన సిబ్బంది వాహనంతో సహా 8లక్షలు విలువ గల ఎర్ర చందనంను స్వాధీనం చేసుకున్నారు.రేంజర్ వెంకట్రమణ తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. పులిగొనుపల్లి సమీప ప్రాంతంలో అక్రమ రవాణాకు ఎర్రచందనం సిద్ధం గా ఉన్నట్లు వచ్చిన సమాచారంతో కాపు కాచిన అటవీ సిబ్బంది, మంగళవారం మధ్య రాత్రి 2గంటలకు హోండా కారు వేగంగా రావడంతో వాహనాన్ని ఆపినా,ఆగక పోవడంతో నెరబైలు వైపు దూసుకెళ్ళింది. అటవీ సిబ్బంది చేజింగ్ చేస్తూ శరవేగంగా వెళ్లి అడ్డుకోవడంతో ఇద్దరు ముద్దాయి లు కమ్మపల్లి వద్ద కారు అపి చీకట్లోకి వెళ్లి తప్పించుకున్నారు.పట్టుబడిన వాహనంలో 181కేజీలు బరువు గల 6దుంగలు ఉన్నట్లు తెలిపారు వీటి విలువ వాహనంతో సహా 8లక్షల రూపాయలు ఉండచ్చునన్నారు.ఈ దాడిలో యఫ్ ఎస్ ఒ ప్రదీప్ కుమార్, యఫ్ బి ఒ లు ప్రదీప్ చాంద్, రాజేష్ కుమార్, జె బి నిఖిల్, డ్రైవర్ శంకర్, ప్రొటెక్షన్ వాచర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**డిఎస్పి వెంకటరామయ్య**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 22 సూర్య న్యూస్** అసాంఘిక కార్యక్రపాలకు పాల్పడితే చర్యలు తప్పవని డిఎస్పి వెంకటరామయ్య హెచ్చరించారు. మండల పరిధిలోని అరికెర గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని, విషయం తెలుసు కున్న ఎస్సై నరసింహులు, సిబ్బందితో దాడి చేసి 12 మందిని, నాలుగు ద్విచక్ర వాహనాలు,నాలుగు కార్లను,8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని దాదాపు లక్ష 69 వేల రూపాయలను స్వాధీన పరచుకున్నట్లు డిఎస్పి వెంకట రామయ్య తెలిపారు.లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, బాబురావు వేరే వేరే మండలాల నుండి పేకాట ఆడుతున్నట్లు తెలిపారు.పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 12 పోలీస్ స్టేషన్ లు వస్తాయని,ఎవరైనా పేకాట ఆడడం గానీ, సారా తయారు చేయడం గానీ, సారా విక్రయించడం గాని చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ పై 2 కోట్లకు పైగా ఉన్న బకాయిలను తక్షణమే వసూళ్లు చేయాలి

**ప్రెస్ క్లబ్ సాధన జేఏసీ నేతల డిమాండ్**

**ఆ నగదును ప్రెస్ క్లబ్ అభివృద్ధికి,విజయవాడలోని జర్నలిస్ట్ సంక్షేమానికి వినియోగించాలి...అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల ఆదేశాలు**

**ప్రెస్ క్లబ్ ను స్వాధీన పరుచుకుని అధికారులు, జర్నలిస్టులతో కలిపి కమిటీ వెయ్యాలి...కూటమి ప్రభుత్వం విజయవాడ ప్రెస్ క్లబ్ పై దృష్టి సారించాలి**

**విజయవాడ అక్టోబర్ 22 సూర్య న్యూస్** వివిధ ప్రభుత్వ శాఖలకు పన్నుల రూపేనా బకాయి పడిన రెండు కోట్లపైగా మొత్తాన్ని ప్రెస్ క్లబ్ మాది అంటున్న ఏపీయూడబ్ల్యూజే నేతల నుంచి వసూలు చేయడంతో పాటు ఆ డబ్బుని విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించే విధంగా ఆ ఆ శాఖలతో పాటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని" ప్రెస్ క్లబ్ అందరిదీ విజయవాడ ప్రెస్ క్లబ్ సాధన సమితి" డిమాండ్ చేసింది.నాటి నుండి నేటి వరకు విజయవాడ ప్రెస్ క్లబ్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ శాఖలకు కోట్లాది రూపాయలు పన్నులు బకాయి పడుతూ విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి రూపాయి కూడా ఖర్చు పెట్టని విజయవాడ ప్రెస్ క్లబ్ పాలకవర్గ చర్యలను జేఏసీ తీవ్రంగా ఖండించింది.మంగళవారం స్థానిక సీతారాంపురం జంక్షన్ లో ఏపీ ఎం పి ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ క్లబ్ అందరిదీ జేఏసీ సమావేశంలో వివిధ జర్నలిస్టులు పాల్గొన్నారు.విజయవాడ ప్రెస్ క్లబ్ అంశాలు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ విజయవాడలో 2000 మంది పైబడి అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్న కేవలము 120 మందికి మాత్రమే విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వాలు ఇచ్చి మిగతా జర్నలిస్టులు. అందరికీ సభ్యత్వాలు. అందజేయకపోవటానికి గత సంవత్సరముగా జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్న విషయము విధిదమే.ఇది ఇలా ఉండగా గత కొంతకాలంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రెస్ క్లబ్ యాజమాన్య వైఖరిని తప్పుపడుతూ కోట్లాది రూపాయలు పెనాల్టీ వేయటం పట్ల జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయమని ఇరిగేషన్ శాఖ వారు నోటీసులు ఇవ్వటమే కాక కోటి 80 లక్షలు బకాయిలు చెల్లించమని నోటీసు ఇవ్వడం పట్ల జేఏసీ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఆ డబ్బును తక్షణమే ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ యాజమాన్యంతో కానీ, ఇది అందరి ప్రెస్ క్లబ్ కాదు ఏపీడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అంటున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) నుంచి వసూలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఏపీయూడబ్ల్యూజే కబంధహస్తాల నుంచి ప్రెస్ క్లబ్ ను కాపాడి రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన విజయవాడ జర్నలిస్టులకు సభ్యత్వాలు కల్పించి ఎన్నికలు నిర్వహించవలసినదిగా జేఏసీ డిమాండ్ చేసింది. 1971లో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి హయాంలో విజయవాడ ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేశారని ఆ సమయంలో గానీ, 1995లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం చేశారని ఆ సమయంలో కూడా ఎక్కడ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) శిలాఫలకాలపై ప్రస్తావనలేదని జర్నలిస్టుల సంఘ నాయకులు అందరూ ముక్తకంఠంతో అన్నారు.ప్రెస్ క్లబ్ ను జర్నలిస్టుల కుటుంబ కార్యక్రమాలకు కానీ, జర్నలిస్టుల సంఘాల సమావేశా లకు కానీ, ఇవ్వకుండా పూర్తిగా వ్యాపార దృక్పథంతో పాలకవర్గం నిర్వహించటం పట్ల జేఏసీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.2023 డిసెంబర్ 11న నాటి సబ్ కలెక్టర్ విజయవాడ వారు నివేదిక ఇస్తూ ఈ విషయాన్ని స్పష్టం చేశారని అన్నారు.సబ్ కలెక్టర్ నివేదికను పరిగణలోకి తీసుకొని విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పించి ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చాలని జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసాద్ బాబు, టి.ఏ.పి.జె.ఏ. అధ్యక్షులు చందన మధు, ఏపీయూజే రాష్ట్ర నాయకులు కాకుమాను వెంకట్ వేణు, ఐ.ఎఫ్.డబ్ల్యూ.యు.జె. రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ, పసుపులేటి చైతన్య కే హరికృష్ణ ప్రసాద్,తాడికొండ బాలాజీ, జాబ్ నాయకులు పి ప్రభాకర్ రావు,ఆర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## సమాచారం హక్కు పై అవగాహన సదస్సు




**హలహర్వి అక్టోబర్ 22 సూర్య న్యూస్** సమాచార హక్కు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలిని ఏఓ శివ శంకర అన్నారు.మంగళవారం రైతు భరోసా కేంద్రంలో మండలం స్థాయి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయంలో సమాచార వాక్కు చట్ట ప్రకారం అడిగిన సమాచారాన్ని అధికారులు ఇవ్వాలన్నారు.దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మా రోడ్డును బాగుచేయండి మహాప్రభో


**చిలమత్తూరు రూరల్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** చిలమత్తూర్ మండల పరిధిలోని సంజీవరాయనిపల్లి గ్రామంలో గుంతల మయంగా ఉన్న పట్టించుకోని నాథుడే లేకపాయే ఎన్నో సందర్భాలలో బురద గుంత లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు చిలమత్తూరు కు పోవడానికి ఈ రోడ్డు మార్గంలోనే పాతచామలపల్లి, ఆదేపల్లి, తండా, హుషన్ పురం, భూపసముద్రం, అన్ని గ్రామాల ప్రజలు ఈ దారిగుండా పోవాలి కానీ ఈ రోడ్డును పట్టించుకోని పాపాన ఏ అధికారులు లేకపాయ అని సంజీవరాయనిపల్లి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా మండల పరిధిలోని అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని పల్లె ప్రజలు కోరుతున్నారు



## గ్రామ ఫీడర్ కు విద్యుత్ సరఫరా నిలిపివేత

**విద్యుత్ ఏఈ గుర్రప్ప**

**హాలహర్వి అక్టోబర్ 22 సూర్య న్యూస్** హాలహర్వి ఆలూరు మండలంలోని కరిడిగుడ్డం గ్రామ విద్యుత్ ఫిడర్ కు బుధవారం ఉదయం 10 గంటల నుంచి 1.50 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని విద్యుత్ ఏఈ గుర్రప్ప అన్నారు. మంగళవారం హలహర్వి విలేకరులు సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ అదేవిధంగా విరుపాపురం గ్రామ ఆర్ డబ్ల్యూఎస్,అరికెర గ్రామ విద్యుత్ ఫీడర్లలో తాత్కాలికంగా మరమత్తు పనులు ఉన్నాయన్నారు. అందుకు గాను విద్యుత్ వినియోగదారులు గమనించుకోవాలని విద్యుత్ ఏఈ గుర్రప్ప తెలిపారు.ఆలూరు 9705347010 మరిన్ని వివరాలకు ఈ నెంబర్ సంప్రదించాలన్నారు.



## బాచేపల్లి గ్రామంలో ప్రారంభమైన

# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,తితిదే**

**తిరుపతి అక్టోబర్ 22 సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ అవధాని, ఉపాధ్యాయులు కవిరాజు గంగుల నాగరాజుచే ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లాల రఘునాథ శర్మ, సర్పంచ్ నాగేంద్ర, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయ రావు, కశెట్టి నాగిరెడ్డి, రాటాల శ్రీనివాసులు, బద్రివరసయ్యగారి పాములేటి, రాటాల లక్ష్మీ నారాయణ, పాపగారి నరసింహారావు, భద్రి నరసింహుడు, తెలుగు లింగమయ్య, శీలం హరినాథ రెడ్డి, శీలం రామేశ్వర రెడ్డి, గొల్ల శ్రీరాములు, కల్లూరి తిరిపేలు, గుండా నరసింహయ్య , తోటంశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





## గుంతకల్ పట్టణంలో కీర్తి వైన్ ప్రారంభం

**గుంతకల్లు అక్టోబర్ 22 సూర్య న్యూస్** గుంతకల్ పట్టణంలో హనుమాన్ సర్కిల్ నందు కీర్తి వైన్స్ మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ నియోజవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ పాల్గొని రిబ్బన్ కట్ చేసి కీర్తి వైన్స్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కీర్తి వైన్స్ అధినేత రవి శంకర్ ముఖ్యఅతిథులకు సేవ పూలమాలతో సత్కరించారు.ఈ కార్య క్రమంలో పార్టీలకుతీతంగా నరసింహులు, దేగులపాడు మారయ్య,లాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదు

**మీడియా సమావేశంలో వైసీపీ పార్టీపై ఘాటు వ్యాఖ్యలు...మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్**

**చిన్న గొట్టిగల్లు అక్టోబర్ 22 సూర్య న్యూస్** తప్పుడు ఆరోపణ చేస్తే సహించే ప్రసక్తే లేదని మీడియా సమావేశంలో వైసిపి పార్టీపై ఘాటు వ్యాఖ్యలతో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భాకరాపేటలో సర్వే నంబర్ 329 లో గత ప్రభుత్వం అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు.చేశారని కొంతమంది వైసిపి నాయకులు దొంగ పట్టాలు సృష్టించి అనర్హులకు పంపిణీ చేశారన్నారు.దొంగ పట్టాలు రెవెన్యూ అధికారులు దృష్టికి రావడంతో రెవెన్యూ అధికారులు లబ్దదారులకు నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు లబ్దదారులనూ 22 తేదీన మంగళవారంఅధికారుల ముందు పట్టాలతోహాజరు కావాలని ఆదేశించారు.ఈ రెవెన్యూ నోటీసులు ఆధారంగా వైసీపీ నాయకులు కూటమి నాయకులు గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి పట్టాలను కూటమి నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని చిన్న గొట్టిగల్ మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ అన్నారు. అంతేకాకుండా అర్హులు ఉంటే వారికి పున పరిశీలించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. అంతేకాకుండా కూటమి నాయకులే ఆక్రమించుకున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తే మాత్రం సహించే ప్రసక్తే లేదని తెలియజేశారు. అంతేకాకుండా వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలపై అవినీతి ఆరోపణలు చేయడమే వైయస్సార్ పార్టీ లక్ష్యం అన్నారు. అంతేకాకుండా. తప్పుడు ఆరోపణలతోనే వైయస్సార్ పార్టీకి 11 సీట్లతోనే ప్రజలు సరైన టైంలో సరైన నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ కాకి రమణ జై చంద్ర మళ్లీ మండల మైనార్టీ నాయకుడు హైదరవల్లి సురేంద్ర నాయుడు రమేష్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 23 అక్టోబర్, 2024

### దుత్తలూరు మండలం లక్ష్మీపురంలో...

# క్వార్ట్జ్ మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

**క్వార్ట్జ్ మైనింగ్ ను పూర్తిగా వ్యతిరేకించిన గ్రామస్తులు**

**దుత్తలూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో సర్వే నంబర్114/పి లో వేధ మైన్స్ మినరల్ లీజు క్వారి కావలి ఆర్డీఓ వంశీకృష్ణ ఆధ్వర్యంలో



క్వార్ట్జ్ మైనింగ్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణలో క్వార్జ్ మైనింగ్‌ను గ్రామస్తులు పూర్తి గా వ్యతిరేకించారు. మా గ్రామానికి అంత్యంత దగ్గర గా ఉన్నటువంటి ఈ కొండ ప్రాంతం లో నిత్యం పొలాలకు, మూగ జీవులకు వెళ్తూ ఉంటామని అలాంటి దగ్గర క్వార్జ్ పర్మిషన్ ఇస్తే మూగజీవాలకు అలాగే గ్రామం లోని ప్రజలకు ఆరోగ్య సమస్యలు కలుగుతాయని ,ఈ విధంగా అనేక ఇబ్బందులు కలుగుతాయని, అలాగే మెట్ట ప్రాంతమైన మా గ్రామంలో మా జీవనాధారమైన మెట్టపైరు దెబ్బతింటుందని, మైనింగ్ ఏర్పాటు చేస్తే కాలుష్యం ఎక్కువై పశుసంపద, పంట పొలాలు నాశనమౌతాయని గ్రామస్తులు వారి ఆవేదన వ్యక్త పరుస్తూ ఆర్డీవో గారికి తెలియజేశారు. కాబట్టి ఎలాంటి పరిస్థితుల్లోనైనా మా ప్రాంతంలో క్వారీ పర్మిషన్ ఇవ్వకూడదని , ఒక వేళ ఇస్తే గ్రామంలోని ప్రజలందరూ ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదని తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా ప్రభుత్వం స్పందించి ఈ లీజ్ క్వారీ నీ క్యాన్సిల్ చేయాలని గ్రామస్తులు తెలియజేశారు. అలాగే మాగ్రామంలో క్వార్ట్జ్ మైనింగ్ అనుమతులు మంజూరు చేయవద్దని కావలి ఆర్డీవో ని గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఈఈ అశోక్ కుమార్,తహశీల్దార్ నాగరాజు, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు పాము కాటు తప్పిన ప్రమాదం

**పత్తికొండ అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండల పరిధిలోని జూటూరు గ్రామానికి చెందిన వడ్డే కోసిగి నరసప్ప మిరప చేనుకు నీళ్లు కట్టేందుకు మంగళవారం ఉదయం



10 గంటల సమయంలో వెళ్లారు. మోటారుకు నీళ్ల రావడంలేదని ఫుట్బాల్ కు ఏమైనా అడ్డం పడిందా అని చూసే క్రమంలో ఫుట్బాల్ లొ పాము ఉంది అది చూసి గమనించే లోపే రైతు వడ్డే నరసప్ప చేతికి పాము కాటు వేసింది. హుటా హుటిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో సూపర్ డెంట్ డాక్టర్ కల్పన పాము కాటు వైద్యం చేశారు. పాము కాటు వేసిన వెంటనే రావడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని, కానీ 48 గంటలు గడిచేంత వరకు ఏమి చెప్పలేము అని తెలిపారు.

# విద్యార్థులు సత్ప్రవర్తన తో మెలగాలి

**ట్రైనీ డిఎస్పి ఉషశ్రీ, అర్బన్ సీ ఐ జయన్న**





**పత్తికొండ అక్టోబర్ 22 సూర్య న్యూస్** విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ట్రైనీ డిఎస్పి ఉషశ్రీ, పత్తికొండ అర్బన్ సీఐ ఏ జయన్న కోరారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవము సందర్భముగా పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ హాస్టల్‌ని సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులతో కలిసి పోలీసు సంస్మరణ వారోత్సవాల షెడ్యూలు పోలీసుల సంస్మరణ దినోత్సవం యొక్క ముఖ్యాంశాలను వివరించడం జరిగిందన్నారు మరియు స్వీయ క్రమశిక్షణ మరియు సైబర్ నేరాల నేరాలను వివరించారు. మరియు హాస్టల్ లో 10 విద్యార్థులను దత్తత తీసుకోవడము జరిగిందన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు

# అందజేసిన ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట అక్టోబర్ 22సూర్య న్యూస్** నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది. పట్టణానికి చెందిన పొన్నూరుశ్రీనివాసరావుకు1,22,799,చిలకలూరిపేట మండలం పసుమర్తి గ్రామానికి చెందిన షేక్ గౌసుల్ వరకు 67,000,కోమటినేనివారిపాలెం గ్రామానికిచెందిన మద్దాలసాంబశివరావు1,09,258, నాదెండ్ల మండలం చిరుమామిళ్ళ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బీకి 20,000, నాదెండ్ల గ్రామానికి చెందిన కె . కిరణ్ కుమార్ కు 20,675, కొరివి రాజమ్మకు 2,17,200 తుబాడు గ్రామానికి చెందిన షేక్ ముబీనా గారి కుమార్తె కు 1,20,000, సాతులూరు గ్రామానికి చెందిన బండారు వెంకట రమణకు 35,000, పాస్టం కళావతి కు 23,920, తూబాడు గ్రామానికి చెందిన షేక్ నజీర్ కు 20, 000అదే విధంగా నందిగం సుజన బాబు కు 45,000, చెన్ను వెంకట రమణకు 23,920 కి చెందిన చెక్కులను అందించడం జరిగింది.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్



**చిలకలూరిపేట అక్టోబర్ 22సూర్య న్యూస్** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు సూచించారు.పట్టణంలోని కుమ్మరి కాలనీ రెండవ సచివాలయాన్ని మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్ను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.

### బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో

# బాల కార్మికుల ను గుర్తించేందుకు పోలీసుల సహకారం

**గుర్తించిన బాల కార్మికులకు వైద్య పరీక్షలు ఏర్పాటు : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 23 సూర్య న్యూస్** బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, అందుకోసం క్షేత్ర స్థాయిలో దుర్బలమైన ప్రాంతాల పై మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ పి ప్రశాంతి ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలక్టర్ ఛాంబర్ లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆర్థిక, సామాజిక నేపథ్యం కారణంగా సమాజంలో నేడు బాల కార్మిక వ్యవస్థ అంతర్లీనంగా ఉందని, బాల కార్మికులు లేకుండా చూడడంలో మరింత జాగృతితో కమిటి సభ్యులు పనితీరు చూపాల్సి ఉందన్నారు. ప్రజలను ఆమేరకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమాజంలో ఎంత జాగృతి తో కూడిన కార్యక్రమాలు నిర్వహించినా ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉందన్నారు. ప్రధాన కూడళ్ళలో బిక్షటన, చేపల చెరువులు, హొటల్స్, జాతీయ రహదారి లోని డాబాలు, కంపెనీల్లో, మెకానిక్ షెడ్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పని చేస్తున్నట్లు అనేక సందర్భాల్లో గమనించడం జరిగిందన్నారు. అటువంటి చోట్ల బాల కార్మికులు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన



బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో గుర్తించిన దుర్బలమైన ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, తగిన విజిలెన్స్ చేపట్టాల్సి ఉందన్నారు. బాల కార్మికులును గుర్తించిన సమయంలొ ఆయా రోజుల్లో కమిటీ సభ్యులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కమిటీ అధ్వర్యంలో వైద్య అధికారుల సమక్షంలో వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు ఇతర ప్రధాన ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కోసం నిఘా పెట్టడం జరిగిందని, అటువంటి సందర్భాల్లో బాల కార్మికులు ఉండడం తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటి వివరాలు పోలీసులు అందచేస్తారని, ఆయా ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు తరచుగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విజిలెన్స్ సాధారణ తనిఖీలా కాకుండా ఫలవంతంగా ఉండాలనీ కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.14 ఏళ్ళ వయస్సు నిండని బాల కార్మికులు వివిధ పని చేస్తున్నట్లు గానీ భిక్షాటన చేస్తునట్లు గానీ ప్రజల దృష్టికి వొస్తే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని రావాల్సి ఉందనీ జిల్లా కార్మిక శాఖ సహాయ లేబర్ కమిషనర్ బి ఎస్ ఎమ్ వలి తెలిపారు. ఇందుకోసం 94925 55064 , 949255 55065 , 94925 55066 , 94925 55067 నంబర్ల కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత పాటించడం జరుగుతుందని తెలియ చేశారు.

# మా ఇసుక సొసైటీకి న్యాయం చేయాలి

**రోడ్డెక్కిన గిరిజన మహిళలు**

**సొసైటీ సభ్యులను బెదిరిస్తున్న గంట్ల రమేష్ పై చర్యలు తీసుకోవాలి**

**డిటి కి వినతిపత్రం అందించిన సొసైటీ సభ్యులు**

**మణుగూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** మా సొసైటీకి న్యాయం చేయాలని సమ్మక్క-సారక్క ట్రైబల్ ఇసుక క్వారీ కాంట్రాక్టు పరస్పర సహాయక సహకార సంఘం సభ్యులు






మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సోయం కృష్ణ కు వినతిపత్రాన్ని అందించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీఓ, ఆర్డీవో, మైనింగ్ ఏడి కి కూడా వినతిపత్రాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మణుగూరు మండలంలోని చినరావిగూడెం సొసైటీ నుండి డంపింగ్ చేసిన ఇసుకను టిజిఎమ్డీసి ద్వారా 2లక్షల 40 వేల క్యూబిక్ మీటర్లు ఆన్ లైన్ కాగా మిగిలిన 40వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను గిరిజనేతరుడు గంట్ల రమేష్ కి దొడ్డి దారిన అప్పగించారన్నారు. సొసైటీ ద్వారా తోలిన ఇసుక 40 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక మిగిలి పోవడంతో దానిని అధికారులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను అధికారులు దొడ్డిదారిన గిరిజనేతరుడికి కట్టబెట్టారని తెలిపారు. ఓపెన్ టెండర్ పెట్టకుండా గిరిజనేతరుడైన గంట్ల రమేష్ కు ఎట్లా అమ్ముకోవడానికి అనుమతులు ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన ఆర్డరును తీసుకువచ్చి మీ సొసైటీని రద్దు చేపిస్తానని మా సొసైటీ సభ్యులను బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరుడనని నాకు రాజకీయ అండ ఉందని నియోజకవర్గంలో నేను ఎంత చెబితే అంతే.! మీరు నా మాట వినకపోతే మీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని వాపోతున్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న గంట్ల రమేష్ పై ఎస్సి ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి, మా ఇసుక మాకే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆభరణాలు చోరీ

**మణుగూరు అక్టోబర్ 22 సూర్య న్యూస్** ముత్యాలమ్మ తల్లి ఆభరణాలు చోరీకి గురైన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని సమితిసింగారం గ్రామస్థులు



తెలిపిన వివరాల ప్రకారం గ్రామ దేవతగా కొలిచే ముత్యాలమ్మ అమ్మవారికి వెండితో చేసి ధరించిన కండ్లు, మిగతా ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు మంగళవారం ఉదయం తెలిపారు. ముత్యాలమ్మ ఆలయం సమీపంలో సిసి కెమెరాలు ఉన్న అవి పనిచేయక పోవడంతో దొంగలకు అనువుగా మారిందని గ్రామస్థులు తెలుపుతున్నారు.

# రీ సర్వే లో సమస్యలను పరిష్కరిస్తాం

**తాసిల్దార్ నాజమాబాను**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 22 సూర్య న్యూస్** రీ సర్వేలో సమస్యలను అర్జీల రూపంలో తెలియజేస్తే పరిష్కారం చేస్తామని తాసిల్దార్ నామాబాను పేర్కొన్నారు. మంగళవారం హాల హలహర్వి మండలంలోని కుక్కరచేడు గ్రామంలో రీ సర్వే అర్జీలను పరిష్కరిస్తా మని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాజమాబాను మాట్లాడుతూ గ్రామంలో రైతులు తమ తమ పొలాలకు సంబంధించిన సమస్యలు ఏమున్నా అర్జీలు ఇవ్వాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి పరిష్కారం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు రైతులకు తెలియజేశారు. ప్రతి రెవెన్యూ కార్యదర్శి అంకితభావంతో విధులు నిర్వహించి రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుటకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. రైతులు ఎవరో అధైర్పడవద్దని ప్రతి సమస్య క్షుణ్ణంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్డిటీ బ్రహ్మయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్, మండల సర్వేయర్ మంజుల భార్గవి, రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న, విలేజ్ సర్వేయర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.







# గురువింద సామేత తీరులో రోజా విమర్శలు

**నాడు మహిళలదాడులపై నోరు మెదపని రోజా**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**పవన్‌కళ్యాణ్‌పై రోజా విమర్శలను ఖండించిన బాలాజి**



**చిలకలూరిపేట అక్టోబర్ 22సూర్య న్యూస్** జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే మహిళా మంత్రిగా ఉండి కూడా నోరు మెదపని వైసీపీ నాయకులు ఆర్‌కే రోజా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకు దిగడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్‌కే రోజా చేసిన విమర్శలను ఖండించారు. ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ కీచకుల కబంధ హస్తాల్లో మహిళలు, బాలికలు అనుభవించిన నరకం మరిచిపోలేదని, రోజా వ్యవహారం గురివిందసామేతను గుర్తు చేస్తుందని వెల్లడించారు.నిత్యం ప్రజాసేవలో ఉండి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతున్న పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే జనసైనికులు సహించరన్నారు.

**గత ఐదు సంవత్సరాల్లో రోజా చేసిందేమిటి? ...** వైసీపీ పాలనలో ఎమ్మెల్యేగా, మంత్రిగా రోజా ప్రజా సమస్యల విషయంలో ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. నాడు మహిళలపై నిత్యం దాడులు జరుగుతున్నా జబర్ దస్త్ కామెడీ షోకు జడ్జిగా ఆమె నిత్యం యమాబిజీగా ఉండేవారని గుర్తు చేశారు.తాను అధికారంలో ఉన్నసమయంలో ఏం చేశారో మరచిపోయి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల షూట్ ల గురించి మాట్లాడటంతోనే రోజా తీరు తప్పులెన్నటమే తెలిసిన వారికి తమ తప్పులు కనిపించవని వేమన ఎప్పుడో చెప్పారని వెల్లడించారు. చంద్రబాబు అన్‌స్టాపబుల్ టాక్ షో కోసం షూటింగ్ లో పాల్గొనడం, పవన్ కల్యాణ్ సినిమాలలో నటించడం తప్పని ఆమె విమర్శిస్తున్నారని, . షూటింగ్ లలో పాల్గొనే వారికి రాజకీయాలెందుకని ప్రశ్నించారని, మరి గత ఐదేళ్లుగా రోజా చేసిందేమిటని బాలాజి ప్రశ్నించారు. . జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదపకుండా, ఇప్పుడు పవన్ కళ్యాణ్‌పై వేలెత్తి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనకపడేసి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చారని విమర్శించారు.రాష్ట్రంలో ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే కారణమన్నారు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం చర్యలు కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మహిళల భద్రత గురించి జగన్ ఏనాడైనా డిజిపితో మాట్లాడారా? అని ప్రశ్నించారు.

# 50 ఏండ్ల పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమం చారిత్రాత్మకం

**గోడపత్రికలు ఆవిష్కరణ... పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు బి.అఖండ...50 ఏండ్ల పీ.డీ.ఎస్.యూ విద్యార్థి ఉద్యమం చారిత్రాత్మకం**

**కర్నూలు అక్టోబర్ 22 సూర్య న్యూస్** స్థానిక ఆదోని డివిజన్ గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కళాశాలలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఖండ, మాట్లాడుతూ అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో, నవంబర్ 5న విజయవాడలో జరిపే 50 ఏండ్ల పీ.డీ.ఎస్.యూ అర్థ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై పి.డి.ఎస్.యు ఉద్యమించిన ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6 గంటల్లోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. పి.డి.ఎస్.యు విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్మెంట్ ఫీజులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయి అన్నారు.పి.డి.ఎస్.యు నాయకులను ఉత్పత్తి చేసే కేంద్రంగా




ఉందని ఈ సంస్థలో పనిచేసిన నాయకులు అనేక ప్రజా సంఘాల్లో వారి పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం పనిచేస్తున్నారన్నారు. బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయని ఉద్యమాల నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు.కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,రంగవల్లి,కోల శంకర్,స్నేహలత,మారోజు వీరన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు.అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలో,నవంబర్ 5న విజయవాడలో జరిగే సభలను విజయవంతం కావాలని సభ స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం,సమ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రసూల్, మల్లి, ఊశ్లేష్, అశోక్, కళాశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.